RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 49 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జూన్, 5, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ఉద్యోగాలు పదిలం...



### 73 శాతం భారతీయ నిపుణుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం


**గతేడాదితో పోలిస్తే ఉద్యోగ ధీమా 11 శాతం పాయింట్లు వృద్ధి**
**టైర్ 1 నగరాల్లోని 31 శాతం మంది ఉద్యోగంపై పూర్తి విశ్వాసం**
**కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంపై 78 శాతం మంది సానుకూల వైఖరి...**

**న్యూఢిల్లీ,జూన్,4:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తమ ఉద్యోగాలు నిలబడతాయనే నమ్మకం భారతీయ నిపుణుల్లో గణనీయంగా పెరిగింది. దాదాపు పది మందిలో ఏడుగురికి పైగా (73 శాతం) ఉద్యోగులు తమ కొలువుల భద్రతపై విశ్వాసం వ్యక్తం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 11 శాతం పాయింట్ల పెరుగుదల కావడం విశేషం. ప్రముఖ గ్లోబల్ ఎడ్‌టెక్ సంస్థ 'గ్రేట్ లెర్నింగ్' బుధవారం విడుదల చేసిన నివేదికలో ఈఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. నివేదిక ప్రకారం, టైర్ 1 నగరాల్లోని 31 శాతం మంది నిపుణులు తమ ఉద్యోగ భద్రతపై పూర్తి విశ్వాసంతో ఉండగా, టైర్ 2 నగరాల్లో ఈ సంఖ్య 18 శాతంగా ఉంది. పెద్ద సంస్థల్లో పనిచేస్తున్న వారిలో 85 శాతం మంది ఉద్యోగ భద్రతపై నమ్మకం వ్యక్తం చేయగా,50మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్నకంపెనీలలో ఈ శాతం 58శాతానికే పరిమితమైంది.కృత్రిమ మేధ (ఏఐ), ఆటోమేషన్ కారణంగా ఉద్యోగ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నిపుణులు తమను తాము సన్నద్ధం చేసుకుంటున్నారు.

# చీనాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**చీనాబ్ రైల్వే వంతెన ప్రారంభానికి సర్వం సిద్ధం**
**శుక్రవారం ఈ వంతెనను జాతికి అంకితం చేయనున్నా ప్రధాని నరేంద్ర మోది**
**ఈ వంతెన మీదుగా వందే భారత్ రైళ్లు**
**కాట్రా-శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గింపు**
**కాట్రాలో రూ. 46,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం**





**కాట్రా,జూన్,4:** జమ్మూకశ్మీర్ రవాణా సౌకర్యాల మెరుగుదలలో భాగంగా, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ వంతెనపై వందే భారత్ రైళ్ల రాకపోకలతో కాట్రా-శ్రీనగర్ ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ఇది 'నయా కాశ్మీర్' నిర్మాణంలో కీలక ఘట్టమని ప్రధాని పేర్కొన్నారు. చీనాబ్ నదిపై 359 మీటర్ల ఎత్తున, 1,315 మీటర్ల పొడవున నిర్మించిన ఈ ఇంజనీరింగ్ అద్భుతం, ప్రాంతీయ అనుసంధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. భూకంపాలు, బలమైన గాలులను తట్టుకునేలా పటిష్టంగా నిర్మించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) తెలిపింది. దీనిపై వందే భారత్ రైలు ప్రయాణంతో కాట్రా నుంచి శ్రీనగర్‌కు కేవలం3గంటల్లోనే చేరుకోవచ్చని, ప్రస్తుతసమయం కన్నా 2-3 గంటలు ఆదా అవుతుందని పీఎంఓ వివరించింది. కీలకమైన ఈ ప్రాంతంలో మౌలిక వసతుల పెంపుదలకు, అనుసంధానతను పెంచాలన్న ప్రధాని మోదీ నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆప్రకటనపేర్కొంది. చీనాబ్ వంతెతో పాటు, కాట్రాలో ప్రధాని రూ. 46,000 కోట్లకు పెవిలువైన పలు అభివృద్ధి పనులకు కూడా మోదీ ఎల్లుండి శ్రీకారం చుట్టనున్నారు. వీటిలో దేశంలోనే తొలి కేబుల్ ఆధారిత రైలు వంతెన కూడా ఉంది. ఇది కఠినమైన భూభాగంలో సమర్థవంతంగా పనిచేసేలారూపొందించబడింది. ఇంకా,సుమారురూ. 43, 780 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రతిష్ఠాత్మక 272 కిలోమీటర్ల ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్‌లింక్(యూఎస్‌బీఆర్‌ఎల్) ప్రాజెక్టు నూప్రధాని ఆవిష్కరించనున్నారు.ఇది కశ్మీర్ లోయకు దేశంలోని మిగిలిన ప్రాంతాలతోఅన్ని కాలాల్లోనూనిరంతరాయ మైనరవాణాసౌకర్యం కల్పిస్తూ,ప్రాంతీయ రవాణాను సమూలంగామార్చి సామాజిక-ఆర్థిక సమైక్యత ను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది



### భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

న్యూఢిల్లీ,జూన్4 : అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇందుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధని మోదీ దూరంగా ఉండను న్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించిం ది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవ ర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపా టేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థి తులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసా గుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది.

## పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ..

**వేములవాడ కోడెల మృతి దారుణం**
**ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్**
**హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్,జూన్,4,తెలంగాణ పత్రిక: కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు.



### రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం

ఢిల్లీ,: ఇండియన్ ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ చేసిన కామెంట్లకు సంబంధించి లక్నో కోర్టు సమన్లను జారీ చేసింది. ఆఉత్తర్వులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్ ను జస్టిస్ సుభాష్ విద్యార్థితో కూడిన సింగిల్ బెంచ్ ధర్మాసనం నేడు విచారించింది. రాహుల్ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అయినా పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ లేదని స్పష్టం చేసింది. భవిష్యత్ లో సైన్యం గురించి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని రాహు ల్ గాంధీని హెచ్చరించింది. ఇదిలా ఉంటే 2022లో భారత్ జోడో యాత్రలో రాహుల్ మాట్లాడుతూ.. చైనా సైనికులు అరుణాచల్ ప్రదేశ్‌లో భారత ఆర్మీపై దాడులు చేస్తున్నారు. సైనికుల ను కొడుతున్నారు. చైనా 2000 కీలో మీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించి, 20 మంది భారత సైనికులను చంపేసింది.

### బీసీసీఐకి కొత్త అధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా...




ముంబై జూన్ 4, : త్వరలో బీసీసీఐకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఆయన ఎవరో కాదు.. బీసీసీఐ ఉపాధ్యక్షు డిగా ఉన్న రాజీవ్ శుక్లా. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీ సీఐ) నాయకత్వ మార్పుకు సిద్ధమవుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా పేరు తెరపైకి వచ్చింది. అనుభవజ్ఞుడైన రాజకీయ వ్యూహకర్త, క్రికెట్ అడ్మినిస్ట్రేటర్ అయిన శుక్లా బోర్డు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు రాజీవ్ శుక్లా ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రస్తుత చీఫ్ రోజర్ బిన్నీ 2025 జూలైలో 70 ఏళ్లు నిండిన తర్వాత పదవి నుంచి వైదొలగుతారు.

### త్వరలోనే భారత్‌లో స్టార్ లింక్ సేవలు

**కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా**

ఢిల్లీ:ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ కమ్యూనికే షన్స్ సంస్థ స్టార్ లింక్‌కు భారత్‌లో కార్యకలాపాల కోసం లైసెన్సు దాదా పుగా వచ్చినట్లేనని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. స్టార్ లింక్‌కు టెలీకమ్యూనికేషన్ శాఖ లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసిందని ఆయన వెల్లడించారు. ఇండియన్‌నేషనల్ స్పేస్ ప్రమోషన్‌అ ండ్ ఆథరైజే షన్ సెంటర్ తుది అనుమతులు జారీ చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నా రు. ప్రస్తుతం దేశంలో శాటిలైట్ కనెక్టివిటీ కోసం వన్ వెబ్, రిలయన్స్ సంస్థలకు అనుమతులు ఉన్నాయని, స్టార్ లింక్‌కు అనుమతుల జారీ ప్రక్రియ కూడా దాదాపు పూర్తయిందని మంత్రి తెలిపారు.

### జూలై 21 నుంచి పార్లమెంటు సమావేశాలు



న్యూఢిల్లీ : వచ్చే నెల జూలై 21 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం వెల్లడించారు. మే 7న జమ్మూకాశ్మీర్ పెహల్గామ్‌లో ఉగ్రదాడికి 26 మంది మృతి చెందారు. పాకిస్తాన్‌పై ఈ దాడికి ప్రతీకార చర్యగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. ఈ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత తొలిసారి పార్లమెంటరీ సమావేశాలు జరగనుండడం గమనార్హం. కాగా, పెహల్గామ్ దాడి తర్వాత స్పెషల్ పార్లమెంటరీ సెషన్స్ నిర్వహించాలని ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పట్టుబట్టిన సంగతి తెలిసిందే. పెహల్గామ్ దాడి తర్వాత అనంతర పరిణామాలు పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, టీఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్ చేశారు.


### కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు..: కవిత ఫైర్



హైదరాబాద్, జూన్,4,తెలంగాణ పత్రిక: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు.

### అమెరికా వర్సెస్ చైనా

**మిక్కీ, మౌస్ లలో నేతల వ్యవహారం**



**న్యూఢిల్లీ, జూన్ 4:** చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడా నికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో?పసిఫిక్ ఒప్పందా లు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపో యింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందు కు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు.

### ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా

**ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం**



**హైదరాబాద్, జూన్,4,తెలంగాణ పత్రిక:** తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో చోటు-చేసు కున్న ఫుడ్ పాయిజన్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూన్ 2న జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొ త్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్ర ంగా ఉండటంతో ఉస్మానియా ఆసు పత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నా యి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమి కంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడిం చారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు - అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవు తోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్,జూన్,4,తెలంగాణ పత్రిక:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్



తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ -4 తల్లాడ స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ వెంకటకృష్ణ. మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు కాపా సుధాకర్. దగ్గుల రఘుపతి రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా యువజన నాయకులు కటికి కిరణ్ కుమార్. షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుని ఘనంగా సత్కరించిన ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జూన్ 04 :తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవుని నరసయ్యను బుధవారం ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘం ఐక్యతకు, బలోపేతానికి కృషి చేసి,సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం శాలువాతో సత్కారం చేసిన బండి దేవేందర్ యాదవ్ కు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దేవుని నరసయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టికార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బల్లెపు దేవయ్య,దేవుని రమేష్,బల్లెపు ప్రశాంత్,పొన్నం శంకర్,శ్రీశైలం,శ్రీనివాస్, అన్ని కుల సంఘాల పెద్దమనుషులు తదితరులు ఉన్నారు..

## సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు టీబీజీకేస్ ఒక్కరోజు దీక్ష





మందమర్రి టౌన్ జూన్ 0 4 (తెలంగాణ పత్రిక):టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షుడు మిర్యాలరాజిరెడ్డి పిలుపుమేరకు సింగరేణి కార్మికులకు మెరుగైన ఆరోగ్య వైద్య సౌకర్యాలకై ఈ రోజు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ఒకరోజు దీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిబి జీకే ఎస్ యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సెంట్రల్ నాయకులు మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లం అశోక్ యువ నాయకులు సంగి రవి నాయకులు పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 4:జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన ఇరవై నాలుగు మంది లబ్ధిదారులకు ఆరు లక్షల పదిహేను వేల ఐదు వందల రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వీరి వెంట కౌన్సిలర్లు నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు కు 142 దరఖాస్తులు

కరీంనగర్ టౌన్, జూన్4(తెలంగాణ పత్రిక)మానకొండూర్ గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు 142 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు.ప్రతి సమస్య పై పత్యేకంగా చొరవ తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల సాకారం - మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకొని రావడం జరిగిందని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం రోజు చౌటుప్పల్ మండలం లో దామెర గ్రామం లో స్థానిక ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మండలం, సంస్థనారాయణ పూర్ మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం పత్రాలు మునుగోడు శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.శాసన సభ్యులు మాట్లడుతూ..నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఆలస్యమైన విడతలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత మాపై ఉందన్నారు.సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి స్టీలు, సిమెంట్ యాజమాన్యం తో మాట్లడి తక్కువ ధరకు సిమెంటు,స్టీల్ అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ..మొదటి ప్రాధాన్యత పరంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ..అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు అతి తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు కు ప్రభుత్వం ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మంచి రోజులు ఉన్నాయని ప్రతి ఒక్క లబ్ధిదారులు అతి తొందరగా ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## మందమర్రి మార్కెట్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



మందమర్రి టౌన్ జూన్ 04( తెలంగాణ పత్రిక):పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మొదటి వార్షికోత్సవ పాలన విజయోత్సవాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం బి1 లో కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్,సేవాదళ్ నాయకుల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి విజయోత్సవాలు చేసుకోవడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి మరియు పైడిమల్ల నర్సింగ్ మాట్లాడుతూ కాకా మనవడు,వివేక్ వెంకట్ స్వామి, తనయుడు అయినటువంటి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాలన సంవత్సరం గడిచిన సందర్భంగా మందమర్రిలో కేకులు కట్ చేయడం జరిగింది. గెలిచాక పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గానికి పెద్ద కొడుకు లాగా ఉంటానని మాట ఇచ్చి నిలుపుకున్నాడు.లక్ష 35 వేల మెజార్టీతో అతి చిన్న వయసులో విజయం దక్కించుకున్న నాయకుడు గడ్డం వంశి అని మరియు సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలని పోరాడి 144 కోట్ల పెన్షన్ ఫండ్ మంజూరు అయ్యేలా చేసిన ఘనత మరియు సింగరేణిలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని,ఎల్లంపల్లి ముప్పు గ్రామం బాధితులకు పరిహారం ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాలో కరోనా కాలంలో నిలిపివేసిన అజిని ఎక్స్ప్రెస్ పున ప్రారంభం,పెద్దపల్లిలో తిరుపతి ఎక్స్ప్రెస్ ను హాల్టింగు రామగుండంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు కృషి పెద్దపల్లి నియోజకవర్గం లో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు మరియు ఎన్టిపిసి పవర్ ప్లాంట్ విస్తరణకు కృషి,అలాగే బడుగు బలహీన వర్గాలకు త్రాగునీరు అందించేలా బోర్వెల్ లాంటి వివిధ అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామని ముత్తయ్య, వనం నర్సన్న,ఎర్ర రాజు,ఇషాక్, బండి శంకర్,లక్ష్మణ్, వెంకన్న, రాచర్ల గణేష్,సట్ల సంతోష్,విజయ్,సతీష్,వేణు,శ్రీనివాస్, అంజయ్య,రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,,జావిద్ ఖాన్,మూడారపు శేఖర్, సురేందర్(సేవాదళ్), చోటు,మహేష్,సూరజ్,రాజు అజయ్,బాచి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పేదలకు సొంత ఇల్లు, కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే

### - పేదల బతుకుల్లో సంతోషాలు నింపిన కాంగ్రెస్ పార్టీ

### - సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జూన్ 4): గత ప్రభుత్వం పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో కాలం యెల్లదిసిందని కాని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే కాకుండా చేతలతో ఇందిరమ్మ ఇల్లు నిరు పేదలకు పంచి తమ సొంత ఇల్లు కల నెరవేర్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని భీంపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీ ఝాన్సీ గారి అధ్యర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ధృవీకరణ ప్రతం అందచేసారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైస శరత్, మహమ్మద్ తాజ్, రవిచందర్, జి పావని, కురిమిండ్ల రమ, మాజీ సర్పంచ్ జవ్వాజి పద్మ కుమారస్వామి, హుజూరాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, డైరెక్టర్ బిక్షపతి, తోట శంకరయ్యా, తాలపల్లి కుమారస్వామి, తాలపల్లి.గణేష్, ఎలుగం రవి, కొల్లూరి రమేష్, రఫీ, జలీల్, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. తమ సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు..!

## కేడం లింగమూర్తి, జిల్లా గ్రంధాలయ చైర్మన్



హుస్నాబాద్ ఆర్. సి ప్రతినిధి, జూన్ 4 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలో అర్హులైన పేదవారిని గుర్తించి ప్రభుత్వం వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు బుదవారం అక్కన్నపేట మండల పరిధిలో పెద్ద తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి రాజకీయం పైరవీలు జరగలేదని పారదర్శకంగా గ్రామపంచాయతీలో అర్హులైన పేదవారిని గుర్తించి అలాంటి వారికి ఇందిరమ్మ ఇండ్లను అధికారులు మంజూరు చేశారని ఆయన అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ను ప్రారంభించినఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



జల్లాపూర్ (తెలంగాణ పత్రిక) జూన్, 04 జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలోని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్వీఎస్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రామిరెడ్డి వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే విజయుడు జిల్లా ఉద్యాన వ్యవసాయ అధికారులతో పామాయిల్ సాగుపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటను మరింత విస్తృతంగా సాగు చేయించాలని,ప్రతి రైతుకు పామాయిల్ మొక్కలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు.ఈ పంట 25 నుంచి 30 ఏళ్ల జీవన కాలం కలిగి ఉంటుంది,ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడిని,తక్కువ నీటి వినియోగంతో పాటు వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు అత్యుత్తమ మార్గం కాబట్టి ఈ అలంపూర్ నియోజకవర్గంలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యవసాయ , ఉద్యాన శాఖ అధికారులు నేరుగా గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకు ఆయిల్ పామాయిల్ మొక్కలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మానవపాడు మండలంలో ఉన్న మద్దూర్, చందూరు,జల్లాపురం గ్రామాలలో సాగు అవుతున్న పామాయిల్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలని ఇది కేవలం పంట కాదు,భవిష్యత్ తరాలకు ఆదాయానికి చేకూర్చాలని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## మండలంలో శరవేగంగా గ్రామ గ్రామాన కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



తుర్కపల్లి, జూన్ 4 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్య నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కొండాపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తుర్కపల్లి ,జూన్ 4 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు .బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు కొరకై ప్రచార జాతర తుర్కపల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మౌలిక వసతులు కల్పనకు కృషి జరుగుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి ,ఆడిట్ కమిటీ కన్వీనర్ రమణకర్, సభ్యులు సిద్ధులు, జిల్లా నాయకులు దర్శనం వెంకన్న ,రవి, ఉప్పలయ్య, నరేష్, రాజకుమార్, శ్రీమన్నారాయణ, రమేష్, రాములు, ఋషి ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తుటి వెంకటేశం, తలారి మాతయ్య, కట్కూరి వెంకటేష్, పాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న డా.ఉక్కుల అశోక్-నూతన కమిటీ డైరెక్టర్లకు సన్మానం



రంగారెడ్డి జూన్ 04 (తెలంగాణ పత్రిక):-కర్మన్ ఘాట్లోని ప్రముఖ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేకంగా నిర్వహించిన ఆంజనేయ స్వామి పూజల్లో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఉక్కుల అశోక్ పాల్గొన్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో నివేదనలు సమర్పించారు.కార్యక్రమానంతరం దేవస్థానానికి నూతనంగా నియమితులైన కమిటీ డైరెక్టర్లు తోకటి కిరణ్ కుమార్,కొండ్ర సంతోష్ కుమార్ ని డా.ఉక్కుల అశోక్ కలిసి ఘనంగా సన్మానించారు.మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆశిస్తున్నాం అని భక్తులకు మరింత మంచి సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో పలువురు భక్తులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏటీసీ సెంటర్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 4:జగిత్యాల టీఆర్ నగర్ సమీపంలో ఇరవై తొమ్మిది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం గావిస్తున్న అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ ఎ టి సి పనులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు. జగిత్యాల కరీంనగర్ రహదారికి సుమారు 800 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న ఐటిఐ ఏటీసీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన రహదారి సౌకర్యాలు కల్పించడానికి గాను జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్,డివిజన్ సర్వేయర్ విట్టల్ తో కలిసి పరిశీలించి, తగు సూచనలు చేశారు. తెలంగాణ రైసింగ్ వన్ నినాదంతో ముందుకు సాగుతూ,సాంకేతిక రంగంలో రాష్ట్రన్ని నెంబర్ వన్ గా తీర్చి దిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ టి మంత్రి శ్రీధర్ బాబుల సహకారం, సంకల్పం మేరకు జగిత్యాల నియోజకవర్గం వర్గంను సాంకేతిక రంగంలో యువతను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ వీరి వెంట గిరి నాగభూషణం పలువురు నాయకులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## 'దేశాభివృద్ధి' అంటే జిడిపి వృద్ధి మాత్రమేనా?

లాభార్జనే లక్ష్యంగా పరిగణించే పెట్టుబడిదారులు ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఒకానొక దేశం అభివృద్ధి చెందిందా లేదా అన్నదానికి ఆ దేశం దగ్గర ఎంత బంగారం లేదా వెండి వంటి విలువైన లోహాలు ఉన్నాయి అన్నది కొలమానంగా ఉంటుంది. ఒక దేశం ఎంతగా అభివృద్ధి చెందుతోంది అన్నదానికి ఆ దేశం ఆ విలువైన లోహాల నిల్వలను ఎంత మేరకు పెంచుకోగలిగింది అన్నది కొలమానంగా చూసేవారు. ఒక దేశం దగ్గర బంగారం, వెండి నిల్వలు పెరగాలంటే ఆ దేశం ఇతర దేశాలతో చేసే వ్యాపారంలో మిగులు ఉండాలి. అంటే దిగుమతుల విలువ కన్నా ఎగుమతుల విలువ ఎక్కువగా ఉండాలి. ఆ విధంగా వ్యాపారంలో ఏర్పడిన మిగులుకు సమానమైన విలువ ఉన్న బంగారాన్ని దిగుమతి చేసుకునేది ఆ దేశం. దాని వలన తన దగ్గర బంగారం నిల్వలు పెరిగేవి. భారత దేశాన్ని పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ ఇటువంటి దృక్పథాన్నే కలిగివుండేది. ఆడం స్మిత్ ఈ దృక్పథాన్ని గట్టిగా తూర్పారబట్టాడు. తన ప్రసిద్ధ గ్రంథం "ది వెల్త్ ఆఫ్ నేషన్స్" (దేశాల సంపద)లో ఒక దేశం వద్ద ఎంత బంగారం నిల్వ ఉంది అన్నది ఆ దేశ సంపదకు కొలమానంగా చూడడం సరైనది కాదని, ఆ దేశంలో సంపదను ఉత్పత్తి చేసే యంత్రాలు, ముడిసరుకులు వంటివి (కేపిటల్ స్టాక్) ఎంత ఉందన్నదే ఆ దేశ సంపదకు అసలైన కొలమానం అని ఆడం స్మిత్ ప్రతిపాదించాడు. ఆ సంపద ఎటువంటి ఆటంకాలూ లేకుండా అభివృద్ధి చెందాలంటే ఆ దేశం పెట్టుబడుల మీద, మార్కెట్ మీద ఎటువంటి ఆంక్షలూ లేని 'స్వేచ్ఛాయుత పోటీ' వాతావరణాన్ని నెలకొల్పాలని అతడు సూత్రీకరించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ తదితర గుత్త సంస్థలు రాజ్యం మీద చెలాయిస్తున్న పెత్తనం వంటివి కొనసాగకుండా చూస్తేనే స్వేచ్ఛాయుత పోటీ వాతావరణం ఏర్పడగలదని చెప్పాడు. అంతవరకూ ఉన్న దృక్పథానికి పూర్తి భిన్నంగా ఆడం స్మిత్ అవగాహన ఉంది. కాని ఇక్కడ ప్రత్యేకంగా కొట్టవచ్చినట్టు కనిపించేదేమంటే ఆడం స్మిత్ కూడా "దేశం" మీదే దృష్టిని కేంద్రీకరించాడు తప్ప "ప్రజల" మీద కాదు. బంగారం, వెండి మాత్రమే సంపదగా భావించే బదులు మొత్తం కేపిటల్ స్టాక్ అంతటినీ సంపదగా చూడాలని చెప్పాడే కాని అసలు ఎవరి సంపద గురించి మాట్లాడుతున్నామో వారిని (ప్రజలను) పరిగణనలోకి తీసుకోనేలేదు. 17వ శతాబ్దంలో యూరప్ ఖండంలో అప్పటి వరకూ ఎడతెగకుండా సాగుతున్న యుద్ధాలకు ముగింపు పలుకుతూ ఆ యా దేశాల సరిహద్దులను నిర్ణయించుకోడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నారు (వెస్ట్ ఫాలియన్ ట్రీటీస్). అప్పటికి యూరప్‌లో బూర్జువా జాతీయవాదం ప్రబలంగా ఉండేది. అది బాగా ముదిరి 1930వ దశకం నాటికి ఫాసిజం రూపం తీసుకుంది. ఆ విషయాన్ని పక్కన పెడితే బూర్జువా దృక్పథంలో మొదటి నుంచీ దేశం అంటే ప్రజలతో నిమిత్తం లేకుండా వారికన్నా ఉన్నతంగా ఉండే ఒక అస్తిత్వం అన్న భావన కొనసాగుతోంది. ఇక్కడ దేశం అనేది ప్రజలకన్నా ఉన్నతమైనది అంటూనే మరోవైపు జాతీయ ప్రయోజనాలు లేదా దేశ ప్రయోజనాలు అంటే మాత్రం ఆ దేశంలో ఉండే బూర్జువా వర్గపు ప్రయోజనాలుగానే గుర్తించడం జరుగుతోంది. వ్యాపారమే ప్రధాన లాభార్జన మార్గంగా ఉన్న కాలంలో వారి ప్రయోజనాలే దేశానికి అత్యున్నత ప్రయోజనాలుగా గుర్తించే పరిస్థితి ఉండేది. ఆడం స్మిత్ సూత్రీకరణతో దేశ ప్రయోజనాలు లేదా జాతీయ ప్రయోజనాలు అంటే వస్తూత్పత్తి చేసే పారిశ్రామికవేత్తల ప్రయోజనాలే అన్న దృక్పథం వచ్చింది. ఈ మార్పు వచ్చినప్పటికీ, జాతీయ ప్రయోజనాలు అంటే ప్రజల ప్రయోజనాలు కావని, ప్రజలకన్నా ఉన్నతమైన స్థాయిలో ఉండే ప్రయోజనాలు అని తొలి నుండి ఉన్న అవగాహన మాత్రం కొనసాగింది. డేవిడ్ రికార్డో కూడా ఆడం స్మిత్ మాదిరిగానే అభివృద్ధి అంటే దేశంలో పెట్టుబడుల అభివృద్ధి అని భావించాడు. ఐతే దేశంలో పెట్టుబడుల వృద్ధి ఎప్పుడైతే ఇక పెరగకుండా నిలిచిపోతుందో అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ఇక కదలిక కోల్పోయి నిశ్చలమైపోతుందని భయపడ్డాడు. ఈ విషయంలో జేమ్స్ స్టువార్ట్ మిల్ మాత్రం నిశ్చయంగా ఒక మినహాయింపు అనే చెప్పాలి. ఒక దేశం ఆర్థిక వ్యవస్థ నిశ్చలమైనంత మాత్రాన భయపడనవసరం లేదని, అటువంటి నిశ్చల స్థితిలో కార్మికులు గనుక మెరుగైన ఆదాయాలను అంతకు మునుపటికన్నా (పెట్టుబడి వృద్ధి చెందుతున్నప్పటి కన్నా) పొందగలుగుతూ వుంటే ఏ ఇబ్బందీ ఉండదని అతడు చెప్పాడు. తన పూర్వపు ఆర్థికవేత్తలు ఆడం స్మిత్, రికార్డోలకు భిన్నంగా మిల్ పెట్టుబడుల వృద్ధి కన్నా కార్మికుల ప్రయోజనాలకే పెద్ద పీట వేశాడు. ఐతే మామూలుగా సాంప్రదాయ పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థించే మిల్ ఈ విధంగా ఒక విధమైన సోషలిస్టు ఆలోచన వైపు మొగ్గడం వెనుక అతడి భార్య హారియట్ ప్రభావం ఉంది. కేవలం పెట్టుబడుల వృద్ధికే పెద్ద పీట వేసినందుకు, శ్రామిక వర్గ సంక్షేమాన్ని విస్మరించినందుకు ఆడం స్మిత్‌ను, రికార్డోను మనం మరీ అంతగా విమర్శించనక్కరలేదు. నిజానికి వారిద్దరికీ కార్మికుల పట్ల సానుభూతి వుంది. ఐతే కార్మికుల భౌతిక జీవన స్థితిగతులు మెరుగుపడితే వారు మరింత ఎక్కువ సంతానాన్ని కని వృద్ధి చేయగలరని వారు తలిచారు (మాల్థస్ జనాభా సిద్ధాంతం). నిజ వేతనాలు ఒకానొక స్థాయిని దాటి పెరిగితే అప్పుడు పని చేసే కార్మికుల సంఖ్య కూడా ఆ మేరకు పెరుగుతుంది అనుకున్నారు. వేతనాలు పెరగాలంటే కార్మికులు ఇంకా బాగా పని చేయాలని, అప్పుడు సంపద పెరిగి దానితోబాటు కార్మికుల ఆదాయాలు కూడా పెరుగుతాయని వారనుకున్నారు. ఆ విధంగా కార్మికుల జీవితాలు మెరుగుపడడం అనేది ఆ కార్మికుల చేతుల్లోనే ఉందని వారు తలిచారు. కార్మికులు మరింత మెరుగైన ఆదాయాలను పొందగలగాలంటే, తమ స్థితిగతులను మెరుగు పరుచుకోవాలంటే వారు తమ సంతానాన్ని పరిమితం చేసుకోవడం, తమ అలవాట్లను నియంత్రించుకోవడం వంటివి చేయాలని చెప్పారు. ఒక దేశం అనుసరించే విధానం ప్రధానంగా పెట్టుబడుల వృద్ధి పైనే దృష్టి సారించాలి గనుక కార్మికుల సంక్షేమం విషయంలో ఆ విధానం చేయగలిగిందేమీ ఉండదని, పెరిగిన సంపదలో కార్మికుల వాటా పెరగాలంటే ఆ కార్మికులు తమ జీవన శైలిని తగు విధంగా మార్చుకోవలసి వుంటుందని వారు తెలిపారు. పెట్టుబడిదారీ దశ తొలి కాలపు ఆర్థికవేత్తలుగా ఆడం స్మిత్, రికార్డోల వైఖరిని మనం అర్థం చేసుకోవచ్చు. కాని తదనంతర కాలపు ప్రధాన స్రవంతి ఆర్థికవేత్తల విషయంలో మాత్రం కాదు. ఎందుకంటే కార్మికుల ఆదాయాలు పెరిగితే వారు మరింతమంది సంతానాన్ని కంటారన్న మాల్థస్ జనాభా సిద్ధాంతం శుద్ధ తప్పు అని ఎప్పుడో తేలిపోయింది (అంటే పెట్టుబడిదారీ వ్యవస్థ సమర్ధకులు) నేటి కాలంలో కూడా ఒకానొక దేశం పురోగతికి సూచికగా ఆ దేశపు జిడిపినే లెక్కలోకి తీసుకుంటారు. ఆ జిడిపి వృద్ధి సాధించాలంటే పెట్టుబడిదారులు వృద్ధి సాధించడమే కీలకం కనుక ఆ పెట్టుబడిదారులను సంతృప్తిపరుస్తూ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఒక ప్రత్యేకమైన వ్యక్తులుగా వారిని ఆరాధిస్తారు. కార్మికుల అలవాట్లు, జీవనశైలి మారితే తప్ప వారి జీవితాలు మెరుగుపడవు అని స్మిత్, రికార్డో ఆనాడు భావించి వుండొచ్చు (వారి అభిప్రాయం సరైనది కాదు. అది వేరే సంగతి), కాని నేటి కాలపు ఆర్థికవేత్తలు కూడా పెట్టుబడిదారీ వర్గ ఆరాధకులుగా ఉండడం అనేది కేవలం ఒక సైద్ధాంతిక పక్షపాత ధోరణి వల్లనే. ఈ విధమైన పక్షపాతం తాజాగా నీతి ఆయోగ్ సి.ఇ.ఓ చేసిన ప్రకటనలో వ్యక్తం అయింది.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం

### - జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక) :భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు. బుధవారం రోజు న వలిగొండ మండలం నాగారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తాసిల్దార్ దశరథమ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## న్యాల కొండన్నపల్లి లో బీరయ్య పట్నాల ఉత్సవాలు

### - హాజరైన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



గంగాధర జూన్ 4 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని న్యాల కొండన్న పల్లి గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భీరయ్య పట్నాలు, కల్యాణోత్సవం కార్యక్రమానికి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల ఆశీసులు అందరి పై ఉండి, శుభం జరుగలని కోరారు. కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, కొండగట్టు ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ ఉప్పుల గంగయ్య,మాజీ సర్పంచ్ లు కంకణాల విజేందర్ రెడ్డి, రామిడి సురేందర్ రెడ్డి, నాయకులు గంగరాజు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## భూ భారతి గ్రామ రెవిన్యూ సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 4(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గంన్యాలకల్ మండలంలోని మిర్జాపూర్(న్) గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని ఇందిరమ్మ ఇళ్లకు భూ పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మరియు మాజీ మంత్రి డా ఎ చంద్రశేఖర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులందరికీ సరియైన లాభం జరుగుతుంది మరియు పేదవారి సొంతింటి కళ కేవలం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని వారు వ్యాఖ్యానించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ శ్రీనివాస్ రెడ్డి నరసింహా రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి కోహిర్ మాజీ వైస్ ఎంపీపీ శాకిర్ అలీ పిఏసిఎస్ ఛైర్మెన్ సిద్దిలింగయ్య మాజీ వైస్ ఎంపీపీ గౌస్ కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాచీన నాణాలు పేరుతో మోసగిస్తున్నారని తెలిస్తే వెంటనే సమాచారం అందించండి:ఇచ్చోడ సీఐ బి రాజు



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– జూన్ 04 :– బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండల లో కొందరు వ్యక్తులు ప్రాచీన నాణేలు అని చెప్పి నమ్మించి అమాయక ప్రజలను వాటిని ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు అనే సమాచారం మేరకు బుధవారం రోజు ఇచ్చోడ లో తనికి నిర్వహించగా ఒక వ్యక్తి వద్ద ఒక ఆన కాయిన్ లభించినది. అట్టి కాయిన్ ని స్వాధీన పరచుకుని దాని పై దర్యాప్తు నిర్వహించడం జరుగుతుంది. కావున ఎవరైనా వ్యక్తులు ప్రాచీన నాణాలు అని వాటిని అమ్మడానికి వస్తే అట్టి వ్యక్తుల మాటలు నమ్మవద్దని వాటిని కొని మోసపోవద్దని ఇచ్చోడ సీఐ బి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా ఎస్సై వి పురుషోత్తం, తోపాటు పోలీస్ సిబ్బంది. పాల్గొన్నారు..

## కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్,4 (తెలంగాణ పత్రిక):కోరిన వారి కొంగు బంగారం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి.. నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చే స్వామి.. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం ఉదయం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆలయ కమిటీ చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. గణపురం మండలం బుద్దారం నుండి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్దిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆలయ గర్భ గుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడ వీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే బాలాలయంలో ప్రత్యేక పూజలు చేసి, గర్భగుడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు.

## సమస్యల పరిష్కారానికే భూభారతి అవగాహన సదస్సు





గుండాల, తెలంగాణ పత్రిక: మండలంలోని పెద్ద పడిశాల, అంబాల గ్రామంలో బుధవారంప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహశీల్దార్ శివకోటి. హరి క్రిష్ణ అన్నారు. అర్జీదారుల నుండి పెద్ద పడిశాల 85,అంబాల 44 అర్జీలను స్వీకరించామని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహశీల్దార్ నిట్టల నీలిమ మండల రెవెన్యూ గిర్దావర్ ఏ అనసూర్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, రికార్డ్ అసిస్టెంట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మాత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలని చిలిపి చేడ్ ఎస్సై



నర్సాపూర్ ప్రతినిధి జూన్ :– 04 ( తెలంగాణ దినపత్రిక )ప్రజలు మాత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలని చిలిపి చేడ్ ఎస్సై నర్సింలు తెలిపారు మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బక్రీద్ పండుగ నేపథ్యంలో ఇరు మతాల పెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నర్సింలు మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా గోవాధను చేపట్టవద్దని అన్నారు ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించాలని ఒకరి మతాన్ని ఇంకొకరు గౌరవించుకోవాలని కోరారు చట్టాన్ని గౌరవిస్తూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పోలీసులకు సహకరిస్తూ కొవిడ్ నిబంధనలు పాటిస్తూ పండుగలు జరుపుకోవాలని సూచించారు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవ్వరూ నమ్మ వద్దన్నారు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించాలని కోరారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక):రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామంలో జరిగిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ భారీ స్థాయిలో స్థానాలను కైవసం చేసుకుని గత వైభవాన్ని తిరిగి చాటు చెబుతుందని జోష్యం చెప్పారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మొండి చేయి చూపిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు,ఎంపీలు ప్రజలను కలవలేనిది స్థితిలో ఉన్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం చేస్తుందని వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి వివాహాలకు ఆర్థిక సాయం:రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



ఆమనగల్లు జూన్ 4 తెలంగాణ పత్రిక: రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు పేదింటి వివాహాలకు వరంగా మారుతున్నాయి. బుధవారం ఒక్కరోజే మూడు వివాహాలకు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర మంగళసూత్రాలు ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. మంగళపల్లి వసంత నరసింహ దంపతుల కుమార్తె ప్రజ్ఞ వివాహానికి 21000 తో పాటు పట్టుచీరను కానుక అందించారు. అనంతరం కేశమౌని యాదమ్మ జంగయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. తదుపరి గుర్లకుంట గ్రామానికి చెందిన ఆంగోత్ నాన్కు రమేష్ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. దానికి తోడు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కేశమౌని కుటుంబానికి ఆముగోత్ కుటుంబానికి చేరో 5000 రూపాయల చొప్పున 10,000 ఆర్థిక సాయం అందించారు. హన్మ నాయక్, డైరెక్టర్ నరేష్, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ వార్డ్ సభ్యులు మూడ అశోక్, రామచంద్రయ్య, మహేష్ నాయకులు అమృతం పాండు, మూడ బాలయ్య ,సురేష్, శ్రీను నాయక్ ,మోహన్, రవి, సిద్ధి గారి వెంకటేష్, అంజి, శ్రీకాంత్, మూడ రవి ,రాఘవేందర్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# న్యాక్ సంస్థ ద్వారా కుట్టు మిషన్ ల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండల కేంద్రంలో జిల్లాలోని న్యాక్ సంస్థ ద్వారా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు న్యాక్ ట్రైనర్ కే సంతోషి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో న్యాక్ అధికారుల తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ గంభరావుపేట మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, బిసి అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, చందు గౌడ్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 6 నుంచి బడిబాట కార్యక్రమం డిఇఓ



సంగారెడ్డి జూన్ 4 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిది:సంగారెడ్డి జిల్లాలో ఆరు నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో గ్రామాల్లో నిర్వహిస్తున్నటువంటి సభను పెట్టి ఆ యొక్క సభలో అందరికి తెలిసేలా పిల్లలు ఎంతమంది ఉన్నారు చదువుకొని వారు చిన్న ఏజ్ వాళ్ళు ఎంతమంది పెద్దయేజ వారు ఎంతమంది అనేది తెలుసుకొని వారికి బడిబాట కార్యక్రమం ద్వారా బడిలో చేర్పించే విధంగా తెలపాలని ఆయన సూచించారు. అన్ని మండలాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సుమారుగా మనకు జిల్లాకు ఇచ్చినటువంటి మొత్తం సంఖ్య 11247 మంది విద్యార్థులను చేర్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అలాగే ఒకటి నుంచి ఐదు వయసుగల విద్యార్థులు సుమారుగా 7 000చిల్లర ఉన్నట్లుగా మనకు తెలిసిన విషయాలు ఉన్నాయి కాబట్టి అట్టి పిల్లలను టార్గెట్ కు సరిపడేలా చేయాలని మన నిబంధనల ప్రకారం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 19 తేదీ వరకు సుమారుగా మన టార్గెట్ ను అందుకునే విధంగా లక్ష్యంగా నిర్ణయించినట్లు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కొరడం జరిగినది.

# సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా-సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 4 (తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన రాష్ట్రంలోని ప్రతి పేదవారికి సొంత ఇంటికల నెరవేరాలని సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు మొగడంపల్లీ మండలంలోని మాడ్గి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం ఉజ్వల్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన భూమి పూజలో వారు పాల్గొని కొబ్బరికాయ కొట్టి పునాదులు తీసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్ మాజీ సోసైటి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మొగడంపల్లీ మండల మాజీ కోఆప్షన్ మెంబర్ హర్షద్ పటేల్ ఎంపిడివో మరియు వివిధ శాఖల అధికారులు మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్లు జూన్ 4 తెలంగాణ పత్రిక :రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో సి డబ్ల్యూ సి సభ్యులు డి లిమిటేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు వంశీచందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంచి, చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు యాట నరసింహ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మానయ్య, ఖలీల్, డైరెక్టర్ శ్రీశైలం, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ అనిత విజయ్ కృష్ణ నాయక్ నాయకులు జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, ఎంగాలి ప్రసాద్, శ్రీధర్ రెడ్డి, అలీమ్, అబ్దుల్ ఖాదర్, నరసింహ ఖాదర్ ఖాద్రి %అంబఱ% ఫరీద్ దేవరశెట్టి మహేష్ కాలె మల్లయ్య, ప్రసాద్, సురేష్, కరీం, రహీం, షాబుద్దీన్, శీను, గౌస్, కుమార్ గౌడ్, సురేష్, నాయకులు కండె సాయి, కాలే మల్లయ్య, శ్రీను నాయక్, అంజద్ రఫీ, మజ్జిద్ తదితరులు పాల్గొన్నారు





## సభకు వేలాదిగా తరలివచ్చి

# విజయవంతం చేయండి

### - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక) :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ వేదికగా సుమారు 1500కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో బహిరంగ సభ స్థలాన్ని,ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ జూన్ 6 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసం వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని, ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రతి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపి వాటిని ఆచరణలో చూపిస్తున్నారని అన్నారు. ఈ మెరుకు ప్రతి ఎమ్మెల్యే తో మాట్లాడి కొన్ని సంవత్సరాలుగా శాశ్వతంగా నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఇతర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి 6 తారీకు జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి యువకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న గంధమల్ల ప్రాజెక్టు 700 కోట్లతో, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి 200 కోట్లతో, యాదాద్రి మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 183 కోట్లతో,యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం 100కోట్లతో ,సి ఆర్ ఆర్ –ఎం ఆర్ ఆర్ బిఆర్ %ఉ%బి నిధులు 80 కోట్ల రూపాయల తో, యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణానికి 46 కోట్లతో, వేర్ హౌస్ గోదాముల 20 కోట్లతో,కొలనుపాక, కాల్వపల్లి,హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాల కోసం 15 కోట్లతో,అదేవిధంగా మోటకొండూరును కేవలం మండలంగా చేసి గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని,అందుకే ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం మూడు ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటిని శంకుస్థాపన చేసేందుకు జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు,ప్రజాప్రతినిధులు, యువకులు, తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు.

## సాగు చేసుకునే ప్రతి రైతుకు

# హక్కులు కల్పించి పట్టాలిస్తాం

**- రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి- గత ప్రభుత్వ హయాంలో భూమికి పట్టాలు కాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు- ప్రజా ప్రభుత్వంలో ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమమే భూ భారతి- ఈనెల 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు- చల్లగరిగ, రంగాపూర్ గ్రామాల్లో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జున్,4(తెలంగాణ పత్రిక): సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో సాగు చేసుకునే ప్రతీ ఒక్క రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం చల్లగరిగ, మొగుళ్ళపల్లి మండలం రంగాపూర్ గ్రామాలల్లో ఆయా మండలాల తహసీల్దార్ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో భూపాలపల్లి ఆర్డీవో రవి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో భూమికి పట్టాలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఇచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 04, (తెలంగాణ పత్రిక): మల్లన్న సాగర్ ముంపు గ్రామాల పరిధిలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులందరికీ బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మాట్లాడుతూ ముంపు గ్రామాల పరిధిలోని లక్ష్మాపూర్, వేముల గట్టు, ఎర్రవల్లి, పల్లె పహాడ్, బ్రాహ్మణ బంజేరుపల్లి, ఏటిగడ్డ కిష్టాపూర్, సింగారం గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ మూడు నుండి ఐదు నెలల వేతనాలు బకాయి ఉన్నాయని తెలిపారు. డిసెంబర్లో గ్రామపంచాయతీలో అకౌంట్ రద్దు చేసిన తర్వాత పలు దఫాలుగా కలెక్టర్ దృష్టికి, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ను అడిగిన తమ పరిధిలో ఆర్అండ్ఆర్ కాలనీ లేదని చెప్పడం జరిగిందన్నారు. కార్మికుల పరిస్థితి ఎవరికి చెప్పుకోలేని స్థితి ఉందన్నారు. కావున కలెక్టర్ జోక్యం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్తో చర్చలు జరపడం జరిగిందిని, కలెక్టర్ మాట్లాడుతూ 5 లక్షల 70వేల రూపాయలు విడుదల చేశామని, మిగతా డబ్బులు కూడా త్వరలో విడుదల చేస్తామని, మే నెల నుండి ప్రతినెల జీతాలు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి రవి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు స్వామి, నాగరాజు, రమేష్,కరుణాకర్, మహేందర్, శివ దాస్ ప్రకాష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల రైతు వేదికలో బుధవారం రోజున, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, నాణ్యమైన విత్తనం రైతన్నలకు నేస్తం అనే వినూత్నమైన కార్యక్రమం ద్వారా వరి, పెసర విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. శ్రీనివాసరావు, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఈ.రాంబాబు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, వ్యవసాయ గూడూరు మండలాధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, వ్యవసాయ విస్తరణ అధికారులు మనోజ్, వినయ్, మధు, అలేఖ్య, సుస్మితలు పాల్గొని, (వరంగల్ 44, వరంగల్ 1355, వరంగల్ 1246. పెసర (ఎం జి జి. 385) విత్తనాలు పంపిణీ చేశారు. ప్రతి పంటలో ఈ నాణ్యమైన విత్తనాలను వాడినప్పుడు కనీసం 15 నుండి 15% దిగుబడి పెరిగే అవకాశం ఉందని అన్నారు. విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే, అదే విత్తనాన్ని రెండు నుండి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని అన్నారు. ప్రతి రెవిన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అధ్యయన రైతులకు ఈ విత్తనాన్ని పంపిణీ చేసి, ఆ రకాల గుణగణాలను రైతులకు వివరించారు. ఈ విత్తనం తీసుకున్న రైతులు మంచి దిగుబడులు సాధించి, ఈ నాణ్యమైన విత్తనాలను రాబోయే సీజన్ లో, ఆ గ్రామంలోని ప్రక్క రైతులకు అందించాలని సూచించారు.

# వివాహ వేడుక లో పాల్గొన్న టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 4(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్లో షీలా రమేష్ కూతురి వివాహ వేడుకలో పాల్గొని అక్షంతలు వేసి నూతన వధువు వరులకు శుభాకాంక్షలు తెలిపిన టీజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుచ్చుబుద్దీన్ బిజీ సందీప్ రేవనప్ప శంకర్ కాశీనాథ్ తదితరులు ఉన్నారు

# భూసమస్యల పరిష్కారమే 'భూభారతి' చట్టం లక్ష్యం



ఎల్లారెడ్డి, జూన్4(తెలంగాణ పత్రిక):భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకవచ్చిందని ఆర్డిఓ వీణ పేర్కొన్నారు. సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతు ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలనే లక్ష్యంతో గ్రామాలలో రెవన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. ప్రతి మనిషికి ఆధార్కార్డు ఉన్నట్లే భూమికి భూధార్కార్డు అందించడం జరుగుతుందన్నారు. ఇకమీదట భూముల క్రయవిక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జతచేయాలన్నారు. సాదాబైనామా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉందో తెలుసుకోవడానికి పంచనామా నిర్వహించి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భూముల మ్యుటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికి తప్పనిసరిగా నోటీసులు జారీచేయాలన్నారు. అనంతరం గ్రామంలో రేషన్ షాపును తనిఖీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తహసిల్దార్ ఆకుల సత్యనారాయణ,డిప్యూటీ తహసీల్దార్ తిరుపతి,ఆర్ఐ సాహిత్య,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# "సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి":ఎంపీడీఓ సంతోష్ కుమార్



ఎల్లారెడ్డి, జూన్4(తెలంగాణ పత్రిక):సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్ సూచించారు. ఈసారి ముందస్తుగానే వర్షాలు కురుస్తుండటంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు వైద్యశాఖ అధికారులు,సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగీ,చికున్గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్నిరకాల చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆస్మా,ఎంపీఓ సురేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో ఆర్ సి బి ఫ్యాన్స్ సంబరాలు





ఆమనగల్లు జూన్ 4 తెలంగాణ పత్రిక:ఐపీఎల్–2025లో ఆర్ సి బి గెలవడంతో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో పట్టణంలో ఫ్యాన్స్ సంబరాలు అంబరాన్నంటాయి. ఆర్ సి బి, కోహ్లి అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో పంజాబ్ పై ఆర్ సి బి చిరకాల వాంఛను నెరవేర్చుకుంది. దీంతో అభిమానులు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి ఆనందంతో డ్యాన్సులు చేస్తూ, టపాసులు కాల్చారు.

# వధూవరులను ఆశీర్వదించిన మైనంపల్లి హనుమంతరావు

నర్సాపూర్ ప్రతినిధి జూన్ : 04( తెలంగాణ దినపత్రిక )కౌడిపల్లి లో జరిగిన పెళ్లికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సువాసిని రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో కౌడిపల్లి కి చెందిన ఓబిలాస్ మంజుల రమేష్ గౌడ్ ల కూతురు అఖిల, ఊషమ్మ సత్యాగౌడ్ ల కుమారుడు శ్రీనివాస్ గౌడ్ ల వివాహానికి హాజరయ్యారు. ఆయన వెంట మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా, కిషోర్ గౌడ్, మక్బూల్ జక్కి వీరేష్ అరవింద్ నాయకులు ఉన్నారు.



# కంటోన్మెంట్ లో ఉండటం మీ అందరి అదృష్టం

## - ఘనంగాఎంపీ ఈటెల అభినందనసభ- ఎంపీగా మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న ఈటెల రాజేందర్




సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 04 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గంలో కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిఎంపీ ఈటెల అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నా నగర్ లో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపీగా గెలిచి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నా నగర్ చౌరస్తా నుండి హెవెన్ ప్యాలెస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యునిగా గెలుపొంది సంవత్సరం అయిన సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో హెవెన్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ కు హాజరైన ఈటల రాజేందర్, ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ను బానుక నర్మదా మల్లికార్జున్,వార్డ్ అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలిసి పూలదండ వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ లో ఉండటం మీ అందరి అదృష్టం,పచ్చటి వాతావరణం లో ఉంటున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న పేదలకు తీసుకెళ్లి ఘట్కేసర్లో డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తే వారు ఎలా బ్రతకాలి, ఈ ప్రాంతంలో ఇళ్లల్లో పని చేసుకునే వారికి అక్కడ పని దొరుకు తుందా,అందుకే ఏ ప్రాంతంలో ఉన్న వారికి అక్కడే డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని కోరుతున్నాను. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కూడా లైట్ లేవు, డ్రైనేజ్ లేవు, మంచినీరు లేవు, మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేయడంలో ముందు ఉంటానని మీ అందరికీ మాట ఇస్తున్నాను. వర్షాకాలం వచ్చింది అయినా డ్రైనేజీలు ఇంకా క్లీన్ చేయలేదు. మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని మరోసారి గట్టిగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. పేదలకు కంటికి రెప్పలాగా ఎల్లవేళలా కాపాడుతానని ఆనాడు ఏ మాటయితే ఇచ్చానో,అలానే ఉన్నాను. ముందు కూడా ఉంటానని మీ కుటుంబ సభ్యులు లాగా ఉంటానని ఈటెల రాజేందర్ హామీ ఇస్తున్నానుఅన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బూర్గుల శ్యామసుందర్ గౌడ్,డాక్టర్ వంశీ తిలక్, బి.ఎన్.శ్రీనివాస్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాయల్ కుమార్, పిట్టల నాగేష్ ముదిరాజ్, విజయ్ రామరాజు, బీజేపీ వార్డు అధ్యక్షులు, బిజెపి కన్వీనర్ విజయానంద్,సీనియర్ నాయకులు టోపీ శంకర్,రాజ్ మల్లేష్,నగేష్ ముదిరాజ్,జె.శ్రీకాంత్,అజయ్,శంకర్, స్వరూప్,కులసంఘాలు అధ్యక్షులు,కాలనీ సభ్యులు,బిజెపిశ్రేణులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రవేట్ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ కరువు..!

## - విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు..!!- ఆట స్థలాలు, ఫైర్ సేఫ్టీ ఉండదు- కనీస సౌకర్యాలు లేని ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి- కవ్వ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సంఘ్ డివిజన్ అధ్యక్షులు



హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని,విద్యార్థులకు ఆటలు ఆడడానికి ఆటస్థలం మరియు విద్యార్థుల రక్షణకు ఫైర్ సేఫ్టీ సౌకర్యం లెవని, ప్రైవేట్ యాజమాన్యాలకు ఫీజులే ముఖ్యమనే ఉద్దేశంతోటి విద్యను వ్యాపారం చేస్తున్నాయని కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టం వచ్చినట్లుగా ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్నారని అలాంటి వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోని కనీస సౌకర్యాలు లేనటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు. సరియైన విద్యారత లేని టీచర్లను నియమించుకొని విద్యాబోధన చేస్తున్నారని, ఇష్టానుసారంగా పాఠశాల నడుపుతున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు కావలసిన పుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్ లు టై , బెల్టులు తదితర వస్తువులను కూడా పాఠశాలలో అధిక ధరలకు అమ్ముతూ వ్యాపారం చేస్తున్నారని, ఆయన ఆరోపించారు. గతంలో ఎంఈఓ మరియు డి ఈ ఓ లకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని,ఇప్పటికైనా పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ తనిఖీలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# రైతుల ప్రయోజనాల మేరకు ధాన్యం తూర్పాల్ పట్టే యంత్రాలు :జిల్లా కలెక్టర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)04 జూన్:మెదక్ జిల్లా రైతుల ప్రయోజనాల మేరకు అందుబాటులోకి ధాన్యం తూర్పాల్ పట్టే యంత్రాలు, తేమ శాతాన్ని తగ్గించే యంత్రాలు వచ్చే సీజన్ నుండి అందుబాటులోకి ఉంచుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్దకు ప్రభుత్వం ద్వారా జిల్లాకు 6 ప్యాడి క్లీనర్స్, ప్యాడి డ్రైయర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద అదనపు కలెక్టర్ నగేష్, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, జగదీష్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారి యాదయ్య, అగ్రికల్చర్ వ్యవసాయ సెక్రెటరీ లుసంబంధిత అధికారులతో కలిసి వడ్లు తూర్పాల్ పట్టే యంత్రాలు, ధాన్యం తేమ శాతం తగ్గించే యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూర్పార పట్టి తాలు, తప్ప లేకుండా చేసుకునేందుకు, ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం 01, (06) ప్యాడి క్లీనర్స్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. మూడు ప్యాడి క్లీనర్స్ మెదక్ మార్కెట్ యార్డ్ కు, మరొక మూడు ప్యాడి క్లీనర్స్ రామాయంపేట మార్కెట్ యార్డుకు రావడం జరిగిందన్నారు. గతంలో ఒక ఎకరం ధాన్యం ఎగర బోతకు నాలుగు ఐదు కూలీలు గాలి అనుకూలతను బట్టి నిర్వహించే వారని తెలిపారు. ధాన్యం తూర్పాలు బట్టే యంత్రం ద్వారా సునాయాసంగా గంటకు రెండు నుంచి రెండున్నర ఎకరాలు ఒక మనిషి సహాయంతో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని శుభ్రపరచవచ్చు అని తెలిపారు ఇది రైతులకు ఎంతో మేలు చేకూర్చుందని చెప్పారు. ధాన్యం తేమ శాతాన్ని తగ్గించే యంత్రం రైతులు పండించిన ధాన్యాన్ని వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో ధాన్యం ఆరబెట్టే విషయంలో రైతులు చాలా ఇబ్బంది పడతారని ఈ యంత్రం వల్ల వడ్ల లో ఉన్న తేమ శాతాన్ని అనుకున్న సమయానికి తగ్గించి రైతులు తొందరగా ధాన్యాన్ని విక్రయించే విధంగాఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా జూన్ 04 (తెలంగాణ పత్రిక) : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్ మండలం యెనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లీపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

## భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ జిల్లా:– ప్రతినిధి జూన్ 4 తెలంగాణ పత్రిక : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం రోజున లోకేశ్వరం మండలంలోని పొట్టపల్లి (బి), నర్సాపూర్ (జి) మండలంలోని బూరుగుపల్లి (కె) గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులు అందరూ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యల వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. పొట్ట పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రత్యక్షంగా రైతులను కలసి వారి భూ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల వివరాలు పరిశీలించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఆనంతరం బూరుగుపల్లి (కె) గ్రామానికి వెళ్లిన కలెక్టర్ అక్కడ జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ, ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం పొందనున్నాయి తెలిపారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు రెండో విడత భూ భారతి సదస్సులు జరుగనున్నాయని తెలిపారు. గ్రామ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్లలో ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇంతకుముందు కలెక్టర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అవసరమైన అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తాహసిల్దార్లు సర్వరాజ్, శ్రీకాంత్, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు మాట్లాడితే మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై విమర్శలా..?

## - గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలి..!- గ్రామాల్లోఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎవరున్నారో తెలవదా.?- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి



హుస్నాబాద్ అర్.సి ప్రతినిధి,జూన్ 4 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పది సంవత్సరాలు అధికారం లో ఉండి దాదాపు పది వెల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తే అభివృద్ధి చేసిన నాయకుడి పై కాంగ్రెస్ నాయకుల విమర్శలు సరియైనవి కావని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలెని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ వచ్చి 17 నెలలు గడిచిన నియోజకవర్గం లో సరియైన అభివృద్ధి పనులు జరగలేదని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాష్ట్ర మంత్రి వర్గం లో కీలకంగా వ్యవహరిస్తూన్నరని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాన్ని వినియోగించుకోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం లో తీసుకపోవాలని కోరుతున్నామని ఆయన అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ఏమి జరుగలేదని మంత్రి నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కడ జరిగిన పదే పదే గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేసి రైతు లకు సాగు నీరు అందిస్తానని హామీలు ఇస్తున్నాడే తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రాజెక్టు కాలువ లకు భూ సేకరణ కోసం 437 కోట్లు మంజూరు అయినప్పటికీ ఇంత వరకు భూ సేకరణ పూర్తి కాలేదని, కాలువ పనులు ప్రారంభం కాలేదని గౌరవెల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ వేశారని ఆ కమిటీల్లో ఎవరు ఉన్నారో కాంగ్రెస్ నాయకులకు తెలువదా ? అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకవచ్చిన ఆ పథకం లో ఎంపికలు సరిగ్గా జరుగలేదని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటే అభివృద్ధి జరగదని కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని ఆయన అన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణ ధ్యేయంగా.. ఐ ఎస్ సి హెల్త్ క్యాంప్ ఏర్పాటు..

## అడిషనల్ డీఎంహెచ్వో సుధా రాజేంద్ర..



వీణవంక ప్రతినిధి, జూన్ 4( తెలంగాణ పత్రిక). వీణవంక మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటిగ్రెటెడ్ హెల్త్ క్యాంపియన్ ఐ హెచ్ సి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా హెచ్ఐవి , సిఫిలిస్ పరీక్ష,హెచ్ బి ఎస్ జి వైరల్ స్క్రీనింగ్, టీబీ స్పుటం శంపిల్స్ కలెక్షన్, ఎన్ సి డి , హైపర్ టెన్షన్, డయాభేటీస్ వంటి టెస్టులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ డి మ్ హెచ్ ఒ డాక్టర్ సుదా రాజేంద్ర,డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ చందు మెడికల్ ఆఫీసర్ డిస్ట్రిక్ ప్రోగ్రామ్ మేనేజర్ హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోలర్ సురేందర్ రెడ్డి ,డి పి హెచ్ న్ యం ల్ హెచ్ పి స్ లు, సూపెర్వైజర్స్, ఏ న్ యం లు, ఆశాలు రోగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా జూన్ 04 (తెలంగాణ పత్రిక) రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్‌ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# ప్రజాకవి, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్‌ని సన్మానించిన.టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెంఆర్ సి జూన్ 4 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రజాకవి తెలంగాణ ఉద్యమ నాయకులు జయరాజ్ కి హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్ లో ఉద్యమకారులకు ఇచ్చే నగదు బహుమతిని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు ,కోటి రూపాయల నగదు అందుకున్న సందర్భంగా సింగరేణి హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో జయరాజ్ ని సింగరేణి సిఎండి బలరాం నాయక్ ,డైరెక్టర్లు కొప్పుల. వెంకటేశ్వరావు , సూర్యనారాయణ తో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాకవి జయరాజు ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమన్నారు.

# రాముడుఎందుకుగొప్పవాడు?

## లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జూన్ 4,,(తెలంగాణ పత్రిక జిల్లా పత్రిక) ఎందుకుపూజిస్తున్నాం ఆయన నుమనలాగేమానవజన్మెత్తాడు కదా! ఏమిటి ప్రత్యేకత ఈ రామాయణాన్ని వ్రాసిన మహ ర్షి వాల్మీకి నేటిలెక్కలలో ఒక గిరిజనుడు.రాము డికి సహా యం చేసిన వారు గిరిజనులు వానరులురాముడు ఎంగిలి తిన్నది ఒక గిరిజనస్త్రీదిశబరి రాముడికి అన్యాయం చేసినది వేదవేదాంగవేత్త అయిఉ ఒడి కూడా రాక్షసప్రవృత్తికలిగిన వాడు రావణుడు.పదిహేను సంవత్సరాల ప్రాయంలోనే ఘోరరాక్షసి తాటక ప్రాణాలను వైతరిణిదాటించాడు. శివధనుస్సును అవలీలగా ఎక్కుబెట్టి అతివసీతనుగెలుచుకున్నాడుభార్యాభర్తల అనురాగానికి ఈ రోజుకు కూడా వారేనిర్వచనం! ఎప్పటికీ వారేఅర్థరూపాయి ఆస్థికోసం కన్నతండ్రిని అడ్డం గా నరికే అధములున్న ఈ సృష్టిలోఇంకాసేపట్లో పట్టాభిషే కము, చక్రవర్తి కాబోతున్నాడు! అంతలోనే తండ్రి ఆదేశము అడవులకు పొమ్మనమని,ఏ మాత్రం తొణకలేదు! బెణకలే దుతండ్రిపట్లర వ్యంతధిక్కారమూ లేదు.అడవికి ప్రియ సతి తో,అనుంగుసోదరుడితోపయ నమయ్యాడు తన ప్రియమిత్రు డు, ఆత్మసమోసఖా, ఆత్మ సఖుడయిన గుహుడినిఆప్యా యంగా కౌగలించుకొని ఆదరం గా పలకరించి మౌనంగా గంగ దాటాడు.ఈ గుహుడు ఒక నిషాదుడు రాముడి ఆత్మ అన్నానీకన్నా రాజ్యం నాకు ఏపాటిది! నేను నీకు సేవకుడి ని అని తమ్ముడు భరతుడు కన్నీటితో పాదాలు కడిగిప్రార్థిం చినా, పూవులలోపెట్టి రాజ్యా న్ని తిరిగి అప్పగించినా, తండ్రి కి అనృతదోషము అంటకూడ దని భరతుడి ప్రార్థనతిరస్కరిం చాడు అన్నదమ్ముల అనురా గానికి ఈ నాటికీ ఎవ్వరూ చేరుకోలేని శిఖరాలు ఆ నలు గురు అన్నదమ్ములు భార్య అపహరింపబడ్డ తరువాత అంత దుఃఖాన్ని దిగమింగి జటాయువుకు దహన సంస్కా రాలు చేసి పశు పక్ష్యాదులు కూడ మనలాంటి ప్రాణులే అనిలోకానికిసందేశమిచ్చాడు! పోతే పోయిందిలే ఆడవాళ్ళు బోలెడంతమందిదొరుకుతారు, నాకేంటి మహారాజును' అని అనుకున్నాడా.లేదుఆవిడ దొరికేంత వరకు ప్రాణంలేని కట్టెలాగ బ్రతికాడు తప్ప అన్య స్త్రీలను కన్నెత్తి చూసికూడా ఎరుగడుమనుషులను క్రమ పద్ధతిలో నడిపి విజయాలు చాలామంది యోధులు సాధించారు,కానీచం చల స్వభావులయిన కోతులను ఒక్కతాటిమీదకు తెచ్చి విజయంసాధించాడు. బల మయినశత్రువునుజయించడానికి ఎంత నైపుణ్యం,ఓపిక ఉండాలి ఎంత స్పష్టదృష్టి ఉండాలి. రావణలంక స్వర్ణ లంక! అది వశమయిన తరువాత కూడా అయోధ్యకు తిరిగి వెళ్ళాడు తప్ప, లంకా నగర వైభవం ఆయననుఏమా త్రం మోహంలో పడేయలేదు! బలము,వీర్యము,తేజస్సు,పితృ వాక్పానఏకపత్నీవ్రతము, సోదరప్రేమ,ధర్మవర్త నంగొప్పనాయకత్వం, స్నేహ ధర్మం, ఇంతేనాఆయన సర్వభూతమ నోహరుడు.ఏదిలేదు ఆయన దగ్గర,ఒక్కొక్కలక్షణము ఒక్కొ క్క ఎవరెస్టు శిఖరమే ఆయన తరువాతనే ఎవరయినాయే కాలంలో అయినా అత్యుత్తమ మానవుడుఆయనేఅత్యుత్త మమైనవన్నీ నేనే!' అని కదా కృష్ణపరమాత్మ చెప్పినది! రుద్రులలోశంకరుడు, వేదాలలో సామవేదము,పక్షులలోగరుత్మంతుడు,చెట్లలో రావిచెట్టు మృగాలలో.సింహము, శస్త్రధారులలో.శ్రీ రాముడు వంచకులలో.. జూదము కూడా ఆయనే!విభూతియుక్తము, ఐశ్వర్యయుక్తము,కాంతియుక్త ము, శక్తియుక్తము, అయిన వి ఏదయినా ఆయనే,



## రెవెన్యూ సదస్సు నిర్వహించిన అధికారులు



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 04,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలోని ఎల్లాయిగూడ, వెంకటాపూర్ లో బుధవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఏమున్నా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత గ్రామస్తులకు సూచించారు. మండలంలో జరుగుతున్న సదస్సును గజ్వేల్ ఆర్డీవో చంద్ర కళ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. వెంకటాపూర్ లో 38 దరఖాస్తులు, ఎల్లాయిగూడ లో 34 దరఖాస్తులు వచ్చునట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ సత్యనారాయణ, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపాలెం



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 4)రఘునాథపాలెం మండల పరిధిలోని చిమ్మపూడి జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉ ఒడటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు.


## రైతు ముంగిట్లో శాత్రవేతలు



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) జూన్ 4 :ప్రొఫెసర్ జయ్మంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల ,వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమము నాయకపు గూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.డి. పద్మజ నాణ్యమైన విత్తవాలు వాడి విత్తనోత్పత్తి చేప అధిక ఆదాయం పొందాలని చెప్పారు. అవే విధంగా సిఫారసు మెరకు ఎరువులను వాడాలని, పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పండ్ల మొక్కలను మరియు చెట్లను పెంచాలని దాని వలన కాలుష్యం తగ్గుతుందని తెలియజేసారు. డా. పి. మధుకర్ వరి రకాలు విత్తనోత్పత్తి, రసీదులను భద్రపరచుట మరియు నీటిని సమర్థవంతంగా వినియోగించాలని వివరించారు. వ్యవసాయశాఖ విస్తీర్ణ అధికారి జమము, జీలుగల పచ్చి వివరించారు. వెంకటేష్ పచ్చి రొట్టు ఎరువులను సాగుచేసి భూమిలో కలియ దున్నాలని వివరించారు, పప్పుదిమసల ఏంటలను సాగుచేయాలని తెలిపారు.

## చల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన ప్రణవ్ బాబు...

వీణవంక ప్రతినిధి, జూన్ 4( తెలంగాణ పత్రిక):వీణవంక మండలం చల్లూరు గ్రామ పరిదిలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు పట్టాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 45 మంది లబ్ధిదారులకు ముగ్గుపోసి,కొబ్బరికాయ కొట్టి, గృహ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ..10 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న కళ నిజమైన వేళ సంతోషంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంబంధిత మంత్రులకు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఉమ్మడి వరంగల్ చాత్తాద

# శ్రీవైష్ణవుల ఆధ్యాత్మిక వైభవం


### - విశ్వ శాంతి కై శ్రీ సీతారాముల కళ్యాణం.... తాళ్ళూరి మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి పొడగు వెంకట రమణ సత్యనారాయణ ప్రసాద చిన్న జీయర్ స్వామి పిలుపు



ఉమ్మడి వరంగల్ జిల్లా జూన్ 04 (తెలంగాణపత్రిక) హనుమకొం బాలసముద్రం అడ్వకేట్స్ కాలనీ హనంకొండ వాస్తవ్యులు చాత్తద శ్రీవైష్ణవులు తాడురు ఉదయశ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుమాలిగలో విశ్వశాంతికై మానవసేవే సర్వ ప్రాణి సేవయే మాధవసేవగా 02,03,04, సోమ మంగళ బుధవారం మూడు రోజులు ఆధ్యాత్మిక భగవత్ పూజాదికాల్లో ముఖ్య అతిధిగా రాజమండ్రి జిల్లా తాళ్ళూరి మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి పొడుగు వెంకట రమణ సత్యనారాయణ ప్రసాద జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో సోమవారం అంకురార్పణ, విశ్వక్సేన, పుణ్యహావాచనం, మంగళవారం మహా మృత్య%శీ%జయ, సుదర్శనం హెూమం, సాయంత్రం 50 వ వివాహ స్వర్ణోత్సవ వేడుకల దంపతులైన ఉదయశ్రీ వెంకటేశ్వర స్వామి గార్లకు మంగళస్నానం, బుధవారం రోజున విశ్వశాంతి కై శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవము పొడుగు ప్రసాద జీయర్ స్వామి పర్యవేక్షణలో వేద పండితులు తిరుణహరి.నరసింహస్వామి, శ్రీనివాసస్వామి, మణితేజ, తొమాల వంశీ ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహెూత్సవము ఘనంగా చేశారు, శ్రీ జీయర్ వేడుకలనుద్దేశి%శీ%చి మాట్లాడుతూ మానవళి క్షేమనికై శ్రీ రామచంద్ర మూర్తి మానవ రూపంలో శ్రీరాముడిగా రాజ్యాపాలకుడిగా మాటకు కట్టుబడిన మహెూన్నతుడిగా, సోదర ప్రేమలో ఆత్మీయుడిగా కుటుంబ సంప్రదాయ విలువలు, తండ్రి వాత్సల్యం విష్ణు అవతార మూర్తిగా శ్రీ రాముడిలో చూడాలని చెప్పారు విశ్వ జగత్తు కై పొరుగు దేశాల పై యుద్ధంలో మన సైనికులు గెలవాలని శ్రీరామ రామారామేతి రమే రామే మనోరమే సహస్ర నామ తతుల్యం రామనామా వరాననే అని జై హనుమాన్ అని భక్తులచే పారాయణం చేయించారు, కార్యక్రమం లో చాతాద శ్రీవైష్ణవ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరాంకుశం.వేంకట గిరిధర కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరునగరి రవికుమార్, వరంగల్ నుండి దాస్యం రంగనాధస్వామి, పెద్దలు ఎస్పీ. నర్సింహా స్వామి, దామోదర్, శిరీష, పద్మాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు, చివరిగా అన్న ప్రసాధ వితరనతో కార్యక్రమం సుమారు 200 మందితో సుసంపన్నం ఐనది.

## తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి...

### - జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు..



మంగపేట జూన్ 04 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రతి పేదవాడు ఇల్లు కట్టుకోవాలి అనే ఉద్యేశం తో ప్రతి నియోజకవర్గం లో మొదటి విడుత గా 3500 ఇండ్ల నిర్మాణం చేసుకొనే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అనౌన్స్ చేయగా ప్రభుత్వ అధికారులచే ఎంక్వైరి చేసి అర్హులను గుర్తించి వారికీ ఇండ్ల పట్టాలను ఇందిరమ్మ కమిటీ చే పంచడం జరుగుతుంది మొదటి విడుతలో మంజూరు కానీ ప్రజలకు రెండవ విడుతలో అవుతుంది కచ్చితంగా అర్హులు అయ్యి ఉండి కట్టుకునే ప్రతి కుటుంబం కు ఇందిరమ్మ ఇండ్ల మంజురు జరుగుతుంది అని తెలియజేస్తూ ఒక్కటే సారి అందరికి రావు అని దీన్ని ప్రజలందురు గమనించాలి ఇండ్లు ఇపిస్తాం అని ఎవరైనా మోసపూరిత వ్యక్తులు అంటే వాళ్ళను నమ్మకుండా వారిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అని వివరిస్తూ అదేవిధంగా మొదటి విడుతలో ఇండ్లు రాని వాళ్లకు రెండవ విడుతలో మంజూరు అవుతాయి ఏ ఒక్కరూ కూడ నిరాశ చెందక, బాధ పడకుండా బి ఆర్ ఎస్ , బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోకుండా ఉండాలి అని పార్టీలకు అతీతంగా కచ్చితంగా అర్హులకే ఈ పథకం వర్తిస్తుంది అని తెలుపుతూ అనర్హులకు ఎవరికీ అయినా వస్తే జిల్లా కలెక్టర్ కి, మండల ఎంపీడీఓ పిర్యాదు చేయాలి అంతే కానీ ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేయొద్దు అని అదేవిధంగా గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనా లో ఊరుకోక 10 ఇండ్ల ను కూడ ఇవ్వలేదు, నిరుద్యోగ యువత నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, ఇంటికోక ఉద్యోగం ఇవ్వలేదు అనే విషయం ను ఎవ్వరు మర్చిపోవద్దు అని ఇందిరమ్మ పాలనా లో ప్రతి నియోజకవర్గం లో 3,500 ఇండ్ల ను మొదటి విడుతలో రాష్ట్రంలో 4,16,500 ఇండ్ల ను మంజూరు చేశారు నిరుద్యోగ యువత కోసం,బిఆర్ఎస్ ప్రభుత్వం లో పదేండ్లు ఇవ్వని ఉద్యోగం లు ఏడాది పాలనా లో ప్రజా ప్రభుత్వం లో రిక్రుమెంట్ చేశారు అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం తో కొంత మేరకు యువత కు చేయూత ఉంటుంది అని అర్హులు అయినా ప్రతి కుటుంబం కు పార్టీ లతో అతీతంగా కచ్చితంగా న్యాయం జరుగుతుంది అర్హులు అయినా ప్రతి కుటుంభానికి సంక్షేమ పథకాలు లభిస్తాయి అని తెలియజేస్తున్నాము....

## కాలువలు తీసి మా భూములను సాగుకు అనుగుణంగా చేయండి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు.- యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్.





చిన్నకోడూర్ (సిద్దిపేట) జూన్ 04 (తెలంగాణ పత్రిక): రంగనాయక సాగర్ నుండి (సి వాటర్) భూమిలో నుండి ఊరుతున్న నీరు పెద్ద కోడూరు చెరువు నుండి చిన్నకోడూర్ బ్రాహ్మణుల చెరువు నుండి అమ్మకుంట్ల నుండి ఇబ్రహీం నగర్ చెరువు వరకు మత్తడి నీరు పోయే కాలువలు పూడ్చివేతకు గురై దాదాపు 500 ఎకరాలకు సాగు లేకుండా నిర్మాణశంగా ఉండి అందులో తుంగములచి నిరుపయోగంగా ఉండడంతో గ్రామస్తులు చాలా కాలం నుండి ఏం చేయలేకపోయారు. గత కాలంలో రంగనాయక సాగర్ లేనందున ఈ భూమంతా సాగుకు యోగ్యంగా ఉండేది. ఇప్పుడు రంగనాయక సాగర్ వాటర్ రావడం చేత నీరు కింది నుండి ఊరుతూ భూమిని నిరుపయోగంగా చేసింది. కావున గ్రామస్తులు అందరూ కలిసి అట్టి పూడ్చివేతకు గురైన కాలువలను తిరిగి పునరుద్ధరణ చేయించాలని దీనికి సరైన నక్ష బాటలో గాని రైతుల నుంచి తగు భూమిని ఎంతవరకు అవసరం ఉన్నంత వరకు సేకరించి కాలువ చర్యలను చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ గోపాలకృష్ణ గారిని కలవడంతో వెంటనే స్పందించి డి ఈ ఈ రాజమల్లు, ఎ ఇ ఇ శిరీష , రాజేష్ వచ్చి కాలువను పరిశీలించారు. ఇట్టి విషయాన్ని పై అధికరణ వరకు తీసుకెళ్తానని హామీ ఇస్తూ వర్షాకాలం వచ్చే ముందే కంప్లీట్ చేస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు,కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రైతులు ముకుందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో అలసత్వం వహించొద్దు - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జూన్ 4 (తెలంగాణ పత్రిక): భూభారతి చట్టం పై అవగాహన మరియు దరఖాస్తుల స్వీకరణ కోసం నిర్వహిస్తున్న రెండవ దశ రెవెన్యూ సదస్సులను అధికారులు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం లోకేశ్వరం మండలం ఎడ్దూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో అధికారులు అలసత్వం వహించరాదని సూచించారు. ఎడ్దూర్,పొట్పల్లి గ్రామాల నుంచి 18 దరఖాస్తులు వచ్చాయని ఎమ్మార్వో సర్ఫరాజ్ నవాజ్ కలెక్టర్ కు తెలపటంతో వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో నిర్వహి స్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ ఉన్నారు.

## విత్తనాల షాపులపై అధికారుల ఆకస్మిక తనిఖీలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో ని ఎరువులు, విత్తనాల దుకాణాలపై మండల టాస్క్‌ఫోర్స్ అధికారులు, తనిఖీలు చేపట్టారు. మండల టాస్క్ ఫోర్స్ బృందమైన తహశీల్దార్ కె .రాజు, వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ లతో పాటుగా, సబ్ ఇన్ స్పెక్టర్ కుశ కుమార్ లు బుధవారం నాడు నిర్వహించిన తనిఖీలలో ఉన్నారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్‌ను అధికారులు పరిశీలించారు. అలాగే డీలర్ల లైసెన్సులు, లేబులింగ్, స్టాక్‌లను పరిశీలించారు. డీలర్లు, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుడు మధు కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి) మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, మచ్చెర్ల గ్రామంలో గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన, మడిపెద్ది మధు చిత్రపటానికి పూలమాలవేసి, తమ ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు, తన తోటి మిత్రులు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్ని నింపారు. తధానంతరం మిత్రుని కుటుంబం ఆర్థిక దీన పరిస్థితి చూసి చలించిన, తనతో పాటు చదువుకున్న పదవతరగతి విద్యార్థులు అందరు కలిసి, వారి కుటుంబానికి మేము సైతం ఉన్నామంటూ స్పందించి, 73,000/- రూపాయలు ఆర్థిక సహాయంగా, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తధానంతరం ఆర్థికంగా చితికిపోయిన కుటుంబానికి ఆపన్నాస్తం అందించిన మిత్ర బృందానికి, మడిపెద్ది మధు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.మిత్రులు పేరాల రాము, బుడిగే సతీష్ గౌడ్, మందుల శ్రావణ్, దూడే నరేష్, ముంజాల పూర్ణచందర్ గౌడ్, ఐనవోలు శ్రీధర్ శర్మ, సమ్మెట స్వామి గౌడ్ , ఓసా రమేష్, బత్తుల శ్రీనివాస్, మొల్కపూరి సతీష్ గౌడ్, చీర వీరన్న, షైక్ బురాన్, పసునూరి సంపత్, శ్రీనివాస్, ప్రశాంత్, అశోక్, తదితర మిత్రులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు లేని అనాథ సౌజన్య పెళ్లికి మంత్రి పొంగులేటి శీనన్న భరోసా




(తెలంగాణ పత్రిక )జూన్ 4కూసుమంచికూసుమంచి మండలంలోని హీరా మాన్ తండా గ్రామానికి చెందిన అజ్మీర మంగు అజ్మీర బుజ్జి ఇద్దరూ భార్యాభర్తలు గతంలో మరణించడం జరిగింది వారి కుమార్తె అయిన అజ్మీర సౌజన్య వివాహం సందర్భముగా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని పెద్దల సహకారంతో కలిసి విషయం చెప్పగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు సౌ హృదయంతో అజ్మీర సౌజన్య వివాహానికి ఆర్థిక సాయంతో పాటు పెళ్లి వస్త్రాలను సౌజన్యకి బహుమతిగా అందజేయడం జరిగింది కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం నాయకులు శ్రీనివాస్ రెడ్డి మూడు నాగేశ్వరరావు గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన ఉండాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 04 (తెలంగాణ పత్రిక): పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఇలా అయితేనే మనం అందరం భావితరాలకు మంచి గాలి, నీరు, నేల అందించే వారమవుతామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ ఆర్ సి పురం సహాయ పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు సస్పెండెడ్.:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక ) ట్యూబెక్టమి పేషేంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షబుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబెక్టమి నిర్వహించేందుకు 5000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజి ఎమ్మెల్సీ



దుబ్బాక ప్రతినిధి, జూన్04(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, ద్వితీయ కుమారుడి వివాహం ఎస్.ఎన్.ఆర్ పుష్ప కన్వెన్షన్ అంతాయిపల్లి, తూముకుంట, షామీర్ పేట లోహొబుధవారం జరిగింది. ఈ వివాహానికి మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ హాజరై నూతన వధూ వరులైన బచ్చు శ్రావణ్ కుమార్–మానస లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన గోనేపల్లి సంజీవరెడ్డి

దుబ్బాక ప్రతినిధి, జూన్04(తెలంగాణ పత్రిక):దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రెండవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి బుదవారం మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండవ వార్డులో దుబ్బాక లక్ష్మి, దుబ్బాక కర్ణాకర్ లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దుబ్బాక రవి, బుగ్గరాజు, నరసయ్య, రాజు, దుర్గయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇంధనాల్ ఫ్యాక్టరీ పై చిత్తశుద్ధితో ఉన్నాం. ఎమ్మెల్యే విజేయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

రాజోలి/ధన్వాడ (తెలంగాణ పత్రిక) జూన్, 04 రాజోలి మండలం పెద్దదాన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయదలచినఫ్యాక్టరీ వద్దంటే రైతులను కొడతారా? ప్రజల జోలికి వస్తే క్షమించేది లేదు క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే పచ్చని పొలాల మధ్య చిచ్చుపెట్టే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దు అని అడిగితే బౌన్సర్లతో దాడులు చేయిస్తారా అని అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు ప్రశ్నించారు. బుధవారం రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయదలచిన ఇథనాల్ ఫ్యాక్టరీ దగ్గర జరిగిన తోపులాటలో భాగంగా గాయాలపాలైన పలువురిని గద్వాల ఆసుపత్రిలో ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకూడదని పెద్దధన్వాడ తో పాటుగా చుట్టుపక్కల గ్రామాలు నిరసనలు, నిరాహార దీక్షలు చేస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి నేను వారికి మద్దతు తెలపడం జరిగిందని,ఈ సమస్యపై శాసనమండలిలో చల్లా వెంకటరామిరెడ్డి ప్రస్తావించారని, ఎట్టి పరిస్థితులలో అక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని, సంబంధిత శాఖ అధికారులకు, మంత్రులకు వినతులు అందజేశామని తెలిపారు. నిరాహార దీక్షలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పి నిమ్మరసం అందజేసి, దీక్ష విరమింపజేసిన అధికార పార్టీ నాయకులు, అధికారుల ను నమ్మి నేడు మోసపోయామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఆయన అన్నారు. ఫ్యాక్టరీ రాదని, మీకు న్యాయం చేస్తామని చెప్పిన అధికార పార్టీ నాయకులు ప్రస్తుతం గ్రామంలో ఇంత ఉద్రిక్తత చోటు చేసుకుంటే దీనిపై ఎందుకు స్పందించడం లేదన్నారు. ఒకవైపు ప్రజలు ఇంత ఆవేదనకు గురవుతుంటే..



కొందరు నాయకులు దేవర కార్యక్రమాలలో విందుల్లో పాల్గొంటూఖాళీ సమయాలలో వారి అనుచరులతో సోషల్ మీడియాలో రచ్చగొట్టి, మెసెజ్లను పోస్ట్ చేసి గ్రామాలలో అన్నదమ్ముల లాంటి వ్యక్తుల మధ్య తగాదాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. నిజంగా ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించినట్లయితే నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఎందుకు మద్దతు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు? ఫ్యాక్టరీ ఏర్పాటును ముక్తకంఠంతో నిరసించాల్సింది పోయి, మీ నాయకుడు ఏం చేస్తాడు, మా నాయకుడు ఇలా అని అనవసర రాద్ధాంతాలను సృష్టిస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఫ్యాక్టరీ పై మా నిర్ణయాన్ని మా విధానాన్ని చట్టసభల్లో మేము వెలిబుచ్చిన మా గొంతుకను, మీ ముందు ఉంచుతున్నాం ఆయన ఫ్యాక్టరీ పై తమ నిర్ణయాన్ని మరోసారి స్పష్టంగా తెలియజేశారు.

# బోయిన్ పల్లి సమస్యలు పై పోరాడుతున్న బిజెపి నేత: ఏనుగుల తిరుపతి

### సమస్యల పరిష్కారం చూపుతున్న అధికారులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 04 తెలంగాణ పత్రిక : కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో అంజయ్య నగర్,హరిజన బస్తి, భవాని నగర్,హస్మత్ పేట్ బస్తీలలో డ్రైనేజీ సమస్యలు,డ్రైనేజీ పూడికతీతల విషయమై బిజెపి సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి బుధవారం నాడు కూకట్ పల్లి మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు కలిసి మెమోరాండం ఇచ్చారు.హొడ్రైనేజీ పుడిక తీతలు నెలల తరబడి తీయటం లేదని,తీసిన వ్యర్థాన్ని నెల తరబడి రోడ్లమీద వదిలేస్తున్నారని,మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి పేర్కొన్నారు.దీంతో ఆయా బస్తీలలో ఈగలు,దోమల వలన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని తిరుపతి పేర్కొన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో కొన్ని ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ నిర్మాణం చేయవలసిందిగా కూడా వినతిపత్రంలో తిరుపతి వివరించారు.. ఇందుకుహొజనరల్ మేనేజర్ ప్రభాకర్ రావు సానుకూలంగా స్పందిస్తూ,అతి త్వరలోనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి కి హామీ ఇచ్చారని



తెలియజేశారు.. కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ ఇంటి పన్ను సమస్య పై కూకట్ పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కు ఇంటి అసలు పన్నుకు కుదింపు ఇస్తామని,స్థానిక ప్రజలను నుంచి బలవంతపు వసూలుకు పాల్పడుతున్నారని,గతంలో బిజెపి నేత ఏనుగుల తిరుపతి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం నాడు జోనల్ కమిషనర్ బిల్ కలెక్టర్ పాండు,టాక్స్ ఇన్స్పెక్టర్ సుదర్శన లపై బదిలీ వేటు వేశారు.నూతన టాక్స్ ఇన్స్పెక్టర్ గా వినోద నియమించారు.దీనిపై ఏనుగులు తిరుపతి జోనల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు..

# మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి


### - ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి..- టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి..- హుజురాబాద్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ వెంటనే ప్రారంభించాలి..-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..



హుజురాబాద్ జూన్ 04 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ఆప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఓపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మొక్కలు నాటారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ బియ్యం వదులుకున్నట్టేనా!

కొత్తగూడెం ఆర్ సి జూన్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండలంలో ఒక పత్రిక ప్రకటనలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత కార్డు లేక పేదలు ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ వస్తున్న సంగతి తెలిసినదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసి రేషన్ కార్డులు పంపిణీ చేయకపోవడం వలన కటిక పేదవారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారికి రేషన్ కార్డు ఇచ్చి రేషన్ అందుకొని కడుపునిండా మూడు పూటలా తినేలాగా చేస్తామని మాట ఇచ్చిన సంగతి తెలిసినది పట్టించుకునే దాఖలాలు లేనేలేవు అని ఆయన అన్నారు అదే కాకుండా మీసేవ నుండి అప్లికేషన్లు అప్లై చేసుకుని మీసేవ సెంటర్కు వెళ్లి అడగగా వారు మేము ఎప్పుడో సంబంధిత ఆఫీసుకు పంపించామని చెబుతున్నారు సంబంధిత అధికారుల దగ్గరికి వెళ్లి అడగగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ రేషన్ కార్డుల జారిని నిర్లక్ష్యం చేస్తున్నారు ఇది ఇలా కొనసాగుతూ ఉంటే నిజమైన పేదలు ఎంతో



నష్టపోతారు అదేవిధంగా మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకే ద పాలలో అందిస్తామంటూ ప్రకటనలు వస్తున్నవి అలా మూడు నెలల రేషన్ బియ్యం ఒకే దపాలో అందిస్తే రేషన్ కార్డు అప్లై చేసుకుని రాక వారు రేషన్ బియ్యానికి నోచుకోక ఎంతో నష్టపోతారు కనుక తక్షణమే జూలూరుపాడు మండలంలో ముమ్మరంగా వెరిఫికేషన్ చేసి రేషన్ కార్డులను తక్షణమే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండల అధ్యక్షులు భూక్యా చరణ్ నాయక్, రాంబాబు నాయక్, మండల గౌరవ అధ్యక్షులు గణేష్ నాయక్, వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూన్ 4 తెలంగాణ పత్రిక: సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారిన గ్రామ రెవెన్యూ సదస్సులకు సంబంధించిన వీడియో జిల్లా యంత్రాంగం సీరియస్ గా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతుపై దురుసుగా ప్రవర్తించిన ఏఎస్సైను పోలీస్ శాఖ తరపున సస్పెండ్ జరిగింది.విచారణ కొనసాగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు అధకారులంతా సహకారం అందించాలని సూచించారు.పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు రెండో దశలో భాగంగా ఈ నెల 03 నుంచి 20 వ తేదీ వరకు అన్ని మండలాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 36 రెవెన్యూ గ్రామాలలో 1000 కి పైగా సమస్యలకు సంబంధించి దర ఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యల దరఖాస్తులను సమర్పించి, పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం...





వీణవంక ప్రతినిధి,జూన్ 4( తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి ఇళ్ల పట్టాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో మొదటగా నిరుపేదలైన 9 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని,విడతల వారీగా అందరికీ అవకాశం వస్తుందని, ఎవరు అధైర్య పడద్దని రాకేష్ రెడ్డి తెలిపారు.ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని ఎలాంటి పైరవీలకు తావులేకుండా లబ్ధిదారులను ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసారపు ప్రభుదాస్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్,యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, రవి,పరశురాం రెడ్డి, ఇసాక్,ఏసు రాజు, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు నిర్వహించిన అధికారులు



గజ్వేల్ ప్రతినిధి, జూన్ 04,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలోని ఎల్లాయిగూడ, వెంకటాపూర్ లో బుధవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు ఏమున్నా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత గ్రామస్తులకు సూచించారు. మండలంలో జరుగుతున్న సదస్సును గజ్వేల్ ఆర్డివో చంద్ర కళ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. వెంకటాపూర్ లో 38 దరఖాస్తులు, ఎల్లాయిగూడ లో 34 దరఖాస్తులు వచ్చునట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ సత్యనారాయణ, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## యతి హౌస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన : ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ నిఖిల్ సాయి హెటల్ పక్కన గల యతి హౌస్ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మరియు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుళాచారి. ఎమ్మెల్యే మాట్లాడుతూ...నగరంలో అతి తక్కువ ధరలకే రక రకాల రుచులలో వంటకాలు తయారు చేయడం చానా సంతోషమైన విషయం,ప్రజలు ఒక్కసారి అతి తక్కువ ధరలకే ఆస్వాదించాలని తెలిపారు.రెస్టారెంట్ ను సాత్విక్,సాహిల్,రాజశేఖర్ ప్రమోద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారం 2025 అవార్డుకు ఎంపికైన ....బారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక): క్రాంతికారి సంత్ కబీర్ జాతీయ పురస్కారం 2025కు భారతీయ బౌద్ధ మహాసభ కొమురం భీమ అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ఎంపికైనట్లు అఖిల భారతీయ కవి సమ్మేళన జాతీయ అధ్యక్షులు దిలీప్ గణపతి నెవాస్ పాటిల్, అఖిలభారత అంబేద్కర్ , సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో నిర్వహించే బౌద్ధ సమ్మేళనంలో పాలు పంచుకోవడతో పాటు,భారతదేశంలో నీ వివిధ ప్రాంతాలల్లో అంబేద్కరిజం,తోపాటు బుద్ధిజం ను మారుమూల ప్రాంతాలకు పరిచయం చేయడంతో పాటు నిరంతరం ఈ విషయాలపై పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి కృషి చేస్తున్న వారితోపాటు వివిధ రంగాలలో నైపుణ్యం కనబడచి అణగారిన సమాజం కోసం పనిచేస్తున్న దేశంలోని 19 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు వారు పేర్కొన్నారు. భారతదేశంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ అవార్డుల ఎంపికలో జాతీయ కమిటీ పరిశోధన లో తెలుగు రాష్ట్రాల నుండి నలుగురికి చోటు దక్కగా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 15 మందికి చోటు కల్పించినట్లు వారు వారందులో తెలిపారు.ఈనెల 11న (బుధవారం) కాంతికారి సంత కబీర్ 627 వ జయంతి సందర్భంగా నాగపూర్ పట్టణంలో నిర్వహించే "జాతీయ మెగాఫిసియల్ 2025 " కార్యక్రమంలో బుద్ధిస్ దేశమైన నేపాల్ కు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘన్ ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూణే న్యాయ స్థాన న్యాయమూర్తి, హ్యూమన్ రైట్స్ యాక్ట్ అల్ ఇండియా అధ్యక్షులు సత్యషోదక్ శివాదాస్ నారాయణ మహజన్ తోపాటు దేశ,విదేశాల నుండి ప్రముఖులు పాల్గొనున్నారని వారు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామాజిక సేవల తోపాటు, రానున్న తరానికి బుద్ధిజం ని, అంబెద్కరిజ%శీ% ను చేరవేయడానికి యువతరం ముందుకు వస్తుందని వారు ఆశ భావం పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా :- ప్రతినిధిజూన్ 4 తెలంగాణ పత్రికనిర్మల్ జిల్లా మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మారే దిశగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందాలు మరింత ప్రభావవంతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నియంత్రణ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు ఏర్పాటు చేసిన ప్రగతిరథం -ప్రజా చైతన్యం, ప్రచార రథయాత్ర వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.హొఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలో నిత్యం నాశనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2న మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా స్థాపన కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గ్రామస్థాయిలోనూ స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, వయోవృద్ధుల హక్కులు, బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక నిషేధం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక





కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కళాకారులు సుదర్శన్, నాగరాజు, రఘునాథ్, లక్ష్మణ్, సుదర్శన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

చిట్యాల ,తెలంగాణ పత్రిక: కోరిన వారి కొంగు బంగారం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి. నిష్టతో నమ్మి కొలిచిన భక్తుల కష్టాలు తీర్చే స్వామి.. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన నాణ్యతతో పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం రోజు ఉదయం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అతిథి గృహంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆలయ కమిటీ చైర్మన్, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై అధికారులు, గుత్తేదార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం గణపురం మండలం బుద్ధారం నుండి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు జరుగుతున్న రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భాగిర్తిపేట స్టేజీ, రేగొండ పోలీస్ స్టేషన్, లింగాల క్రాస్ వద్ద జరుగుతున్న ఆర్చి



పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆలయ గర్భ గుడి పనులు, కాంపౌండ్ వాల్, ఆలయ మాడ వీధుల్లో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. అన్ని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకు ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

# "వికసిత్ భారత్ - అమృత కాలం"





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 04బీజేపీ జిల్లా కార్యాలయంలో "వికసిత్ భారత్ - అమృత కాలం" పేరిట కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 ఏళ్ల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి అద్యక్షతన కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరైనారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"గత 11 ఏళ్లుగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి %-% ఇవే మా లక్ష్యాలు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి" అన్నారు.ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూరు వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ పై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయి. ప్రజలు మోదీ గారిని విశ్వసిస్తున్నారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలని తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుంది. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పాలి, అవగాహన కల్పించాలి. ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు."ఈరోజు మీరు పార్టీ కోసం కష్టపడితే, రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముంటుంది. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలి. ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలి. ఇది పార్టీని బలోపేతం చేయడమే కాదు, దేశాన్ని బలోపేతం చేయడమూ" అన్నారు.ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగొట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్,బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ధి ఉత్సవాలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 04) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా (8 వ రోజు) 04-05-2025 బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గ్రామంలోని చిన్నారులకు యోగ పోటీలు నిర్వహించి , బహుమతులు అందజేయడం జరిగింది. దీని వల్ల పిల్లల్లో యోగ పట్ల మరింత ఉత్సాహం కలిగి చిన్నతనం నుంచే వారి జీవితంలో యోగ అలవరుచుకోవడం వల్ల జీవితంలో అత్యున్నతంగా ఎదవగచ్చు అన్న అంశాన్ని యోగ శిక్షకులు కృష్ణహరి, అఖిల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్స్,గ్రామ ప్రజలు పాల్గొని చిన్నారులను అభినందించారు.




# గంజి వాగు బ్రిడ్జి పూర్తి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 04) రాజన్న సిరిసిల్ల జిల్లాబోయినిపల్లి మండలం స్థంభంపెల్లి నుండి వేములవాడ సమీపాన బ్రిడ్జి నిర్మాణ పనులు ఏడాది కాలం నుంచి మధ్యలోనే నిలిపి వేయడం వల్ల ఇక్కడున్న గ్రామాలు స్థంభంపల్లి, గుండనపల్లి, అలాగే బోయినిపల్లి మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూడా ఏ మాత్రం అధికార యంత్రాంగం, స్థానిక రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఈ బ్రిడ్జి నిర్మాణ పనులపై దృష్టి పెట్టకపోవడం వల్ల సామాన్య ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా ప్రజల పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.

# జూలై 5, 6 తేదీ లలో కురవి లో సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- 5న ప్రజా ప్రదర్శన బహిరంగ**

**- విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి**

డోర్నకల్ జూన్ 04(తెలంగాణ పత్రిక)సిపిఐ మానుకోట జిల్లా 3వ మహాసభలు రెండు రోజుల పాటు కురవి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నందున వాటి జయప్రధానికి సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పిలుపునిచ్చారు.కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి కరణం రాజన్న అధ్యక్షత జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయ సారథి మాట్లాడుతూ నాల్గవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగింది అని గొప్పలు చెపుతున్న మోదీ దేశంలో మునుపెన్నులేని విధంగా నిరుద్యోగం, ఆకలి, ఆర్థిక అసమానతలు పెరిగి పోయాయని, తలసరి ఆదాయం పెరగడం తో పాటు పేదరికం విపరీతంగా పెరిగి, కార్పొరేట్ ల దగ్గర లక్షల కోట్ల రూపాయలు పోగుపడ్డాయని విమర్శించారు.హొమహాసభల ఆహ్వాన సంఘ%శీ% ఏర్పాటు ఆహ్వాన గౌరవ అధ్యక్షులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,అధ్యక్షులుగా బివిజయసారథి,కార్యనిర్వహక అధ్యక్షులుగా నల్లు సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా తమ్మెర విశ్వేస్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బి అజయ సారథి రెడ్డి, ఉపప్రదన కార్యదర్శిగా కట్టబోయిన శ్రీనివాస్, కోశాధికారిగా కరణం రాజన్న కురవి లో జరిగే మహాసభలు రాబోయే మూడు సంవత్సరాలకు ప్రజాసమస్యలపై పోరాటాలకు, పార్టీ పటిష్టతకు, స్థానిక సంస్థలలో ఎక్కువ స్థానాలు గెలవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, పెరుగు కుమార్, మామిండ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న,నవీన్, వరిపల్లి వెంకన్న, పాండు రంగాచారీ, వోమ బిక్షపతి, బుర్ర సమ్మయ్య,కె ప్రబేష్ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు భూ భారతి చట్టాని సద్వినియోగం చేసుకోవాలి : మల్లాపూర్ తహసీల్దార్

మల్లాపూర్ జూన్ 4, (తెలంగాణ పత్రిక) భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా గొర్రెపల్లి మరియు దామరాజు పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మల్లాపూర్ మండలం తాహసిల్దార్ రమేష్ గౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతుల భూ భారతి చట్టాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. భూ సమస్యలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు.రైతులతో రెవెన్యూ సంస్థల యొక్క ఉద్దేశము దాని ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. ఈ సమావేశంలో రైతులనుండి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ గౌడ్ డిప్యూటీ తాసిల్దారులు రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.



# పట్టుదలే ఆయుధం...పీహెచ్‌డీ డిగ్రీ అవార్డు అందుకున్న బొబ్బల జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక) నైస్ ట్రోఫీకి క్యారెక్టర్స్టిక్స్ ఆఫ్ మెటీరియల్స్ యూజింగ్ ముల్లర్ మెట్రిక్స్ ఫార్మాలిజం అండ్ స్టాక్స్ వెక్టార్స్ అనే అంశంపై చేసిన పరిశోధనలు గాను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ 13వ స్నాతకోత్సవంలో మోటకొండూరు వాసి బొబ్బల జ్యోతి కి తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పీహెచ్డీ డిగ్రీ అవార్డు అందుకుంది.భౌతిక శాస్త్రంలో ఆమె చేసిన పరిశోధనలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమైనాయి.బుధవారం రోజున జేఎన్టీయూ నుండి పీహెచ్డీ డిగ్రీ ని అవార్డు చేయడం జరిగింది. ఆమె పీహెచ్డీ డిగ్రీ అవార్డు పొందిన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.



# నిజామాబాద్ లో వాహనాలను తనిఖీలు చేసిన ఆర్టీఏ అధికారులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 04 :నిజామాబాద్ బైపాస్ రోడ్ లోని ఖానాపూర్ చౌరస్తాలో ఆర్టీఏ అధికారులు బుధవారం వాహనాల తనిఖీలు చేపట్టారు.మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ వాహనాల డీసీఎం లారీలకు సంబంధించి పత్రాలను పరిశీలించారు.వాహనానికి సంబంధించి సరైన డాక్యుమెంట్ లేని,ఫిట్ నెస్ లేని వాహనాలకు జరిమానాలు విధించినట్టు ఎంవిఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# నిజామాబాద్ నగరంలో అక్రమంగా తరలిస్తున్న సిగరెట్ల పట్టివేత...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 04: మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ నగరానికి అక్రమంగా తరలిస్తున్న సిగరెట్లను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం రాత్రి నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో మహారాష్ట్ర నుంచి జీఎస్టీ చెల్లించకుండా అక్రమంగా నగరానికి తీసుకువస్తున్న సిగరెట్లను పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అనంతరం కమర్షియల్ ట్యాక్స్ అధికారులకు అప్పగించారు.కాగా.. నిజామాబాద్కు నగరానికి చెందిన ఇద్దరు మార్వాడీ వ్యాపారులు మహారాష్ట్ర నుంచి తక్కువ రేట్లకు సిగరెట్లు తీసుకు వస్తున్నట్లు తెలిసింది.వీరు అక్కడి నుంచి తక్కువ ధరకు తెచ్చి ఇక్కడ ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు.

# రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసిన: జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 04: ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు.రెవిన్యూ సిబ్బంది ఏ విధంగా రైతుల వివరాలు (రిజిస్ట్రేషన్) ఆన్ లైన్ పక్రియను,హెల్ప్ డెస్క్,రైతుల దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.రైతుల ద్వారా వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్, తహశీల్దార్ ముంతాజ్బొద్దీన్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

### - మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన బాధితులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం వేలుబల్లి గ్రామానికి చెందిన, జిట్టబోయిన శ్రీశైలం, ఎర్రబోతుల మేఘన, పొడిసెట్టి హేమలత, కొనుకటి వినోద, జక్కుల సమ్మయ్య బాధితులు, పలు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులపాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వేలుబల్లి గ్రామ కమిటీ ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల నాయకులు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కు విషయం చేరవేగా తక్షణమే స్పందించి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించి ఇప్పించారు. 1).జిట్టబోయిన శ్రీశైలం 132000/, 2)ఎర్రబోతుల మేఘన.. 21500/, 3)పొడిశెట్టి హేమలత..26000/, 4)కొనుకటి వినోద... 100000/, మొత్తం =279500 విలువగల చెక్కులను బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో, సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, వేలుబల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లాడి రాజు, బ్లాక్ కమిటీ సభ్యులు సిరబోయిన కళ్యాణ్, హొటల్ లక్ష్మన్, యాదగిరి కిరణ్, పొడిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తుడి లచ్చన్న ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





### - ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి.

గంగాధర(తెలంగాణ పత్రిక, జూన్,04)గంగాధర మండల కేంద్రం లో తూడి లచ్చన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎల్ సీజన్ -06 క్రికెట్ టోర్నమెంట్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత - శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ పోటీలు ప్రారంభానికి ముందు క్రీడాకారులు అందరూ గత రెండు రోజుల క్రితం మరణించిన తూడి లచ్చన్న వాళ్ల అన్న తూడి కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులు అర్పించారు. తుడి లచ్చన్న ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీల్లో 8 జట్లు పాల్గొన్నాయి. విక్రమ్ వైల్డ్ ఫైర్స్ మరియు స్నేర్ఘన్ సూపర్ కింగ్స్ మధ్య పోటీలు ప్రారంభం అయ్యాయి. దీనిలో స్నేర్ఘన్ సూపర్ కింగ్స్ గెలుపొందారు. ఈకార్యక్రమంలో యువ నాయకుడు ఠాగూర్, నారాయణపూర్ మాజీ సర్పంచ్,నజీర్,ర్యాలపల్లి మాజీ ఎంపీటీసీ అట్లా రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, మాజీ ఎంపీటీసీ మల్లాపూర్ శ్రీనివాస్, హరిపటేల్,ప్రదీప్,కిష్మాత్,కట్ల శ్రీనివాస్, కోచ్ గంట విజయ్, లోకిని నరేష్, ప్రణయ్, బబ్బి, ప్రదీప్,రమేష్,శ్రీహరి,విక్రమ్,గంగాధర మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత -శ్రీనివాస్, ర్యాలపల్లి మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, నారాయణపూర్ మాజీ సర్పంచ్ ఎండీ . నజీర్, మల్లాపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మరియు సీనియర్ క్రీడాకారులు ఠాగూర్, మరియు క్రీడకారులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేటు వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం

### - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 04 :- ప్రైవేటు వ్యక్తులు వాహనాలకు పోలీసు సైరన్ వినియోగించినట్లయితే వారి వాహనాలు సీజ్ చేసి, వారిపై చీటింగ్ కేసు నమోదు చేయబడును. ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా అధిక శబ్దం వచ్చేలా వాహన మోడీఫైడ్ హారన్ ఉండరాదు.ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు పోలీసు సైరన్ వినియోగించినట్లయితే వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ప్రైవేట్ వ్యక్తుల వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా మోడిఫైడ్ హారన్ మరియు పోలీసు సైరన్లు ఉపయోగించరాదు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు పట్టణంలో పాఠశాలల వద్ద ఆసుపత్రుల వద్ద వృద్ధులకు చిన్న పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారు అనారోగ్య బారిన పడకుండా ఇలాంటి చర్యలను చేపడుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బుధవారం ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది తెలిపారు.

# కొత్తపల్లి రోడ్డు కోసం ఎమ్మెల్సీ మల్లన్న ను కలిసిన డాక్టర్ గణేష్ గౌటే

### - శాసనమండలిలో చర్చ జరపాలని వినతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో డబుల్ రోడ్డు కోసం గ్రామ నివాసి శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సిరిసిల్ల శాసనసభ్యులు గా పోటీ చేసిన డాక్టర్ గణేష్ గౌటే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసి కొత్తపల్లి గ్రామం కొరకు శాసనమండలిలో ప్రస్తావించి రోడ్డు తోపాటు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని గణేష్ కోరారు దానికి సానుకూలంగా మల్లన్న అభివృద్ధి విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు డాక్టర్ గణేష్ తెలిపారు కొత్తపల్లి రోడ్డు మూడు జిల్లాలను కలిపే విధంగా ఉంటుంది గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల 30 సంవత్సరాలుగా రోడ్డు వేయకపోవడంతో నాతోపాటు ఇక్కడి ప్రజలు ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు పాదయాత్ర చేశారని గత ప్రభుత్వం ఈ రోడ్డును శిలాఫలకం కి పరిమితం చేసిందని ఇప్పటికైనా ఈ రోడ్డు విషయంలో ప్రభుత్వం పట్టించుకుని నిధులు మంజూరు చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని లేనిచో రానున్న రోజులలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని గణేష్ హెచ్చరించారు ఈకార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే, బీజేపీ రాష్ట్ర నాయకుడు గణేష్ ఉత్సవ సమితి ఖైరతాబాద్ కన్వీనర్ నర్సింగ్ గౌడ్, యాదవ సేన రాష్ట్ర అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు

# డిప్యూటి సీఎం దత్తత తీసుకున్న పిప్రీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ...

### - జిల్లా కలెక్టర్ రాజర్షిషా



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 04 :-ఆదిలాబాద్ జిల్లా బజారాత్నూర్ మండలంలో కలెక్టర్ రాజర్షిషా పర్యటించారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క దత్తత తీసుకున్న పిప్రీ గ్రామంలో బుధవారం రోజునా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కలెక్టర్ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీ ఓ, ఈవో, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల అడ్మిషన్స్ డ్రైవ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ అడ్మిషన్ తీసుకోవాలని డ్రైవ్ నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు డిఐఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగన్నపేట లోని 10వ తరగతి పాసైన విద్యార్థిని, విద్యార్థులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.శ్రీధర్ కళాశాల అధ్యాపక బృందం కె.గజానంద్, ఎన్.శ్రీనివాస్ ఎం.పాపారావు ఎం.సత్యనారాయణ సిహెచ్. రవి హెచ్. శ్రీధర్ తోపాటు కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు

# భూభారతితో దరణి కష్టాలు మటుమాయం

### - పోరండ్ల రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ టౌన్, జూన్ 4(తెలంగాణ పత్రిక)ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధ సమస్యలు భూ భారతి చట్టంతో సమసిపోతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి వల్ల రైతులు పడిను కష్టాలు ఇన్నీ,అన్నీ కావన్నారు. ధరణి లోని లొసుగులను అవకాశంగా చేసుకొని గ్రామాల్లో కొందరు ఆక్రమణలకు తెగబడ్డారని, కాగా మరికొందరు అక్రమ బదలాయింపులకు పాల్పడ్డారన్నారు. దీంతో గ్రామాల్లో భూవివాదాలు పెచ్చుమీరిపోయాయని, హత్యలకు దారితీసిన సంఘటలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. దరణిలోని లోపాల కారణంగా రైతులు,భూ యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టంతో రైతుల చిక్కులు తీరుతాయన్నారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు.రైతులకు భూభారతి వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. రైతులకు సర్వరోగ నివారణిగా భూభారతి పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా భూసంబంధ సమస్యలు ఉంటే ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఉప తహసీల్దార్ రాకేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిత్వ శాఖ ఐ అండ్ బి సెక్రటరిని. కలిసిన జిల్లా కలెక్టర్:



ఏటూరునాగారం(ములుగు)జూన్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: బుదవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు వెచ్చేసిన కేంద్ర మంత్రిత్వ శాఖ, ఐ అండ్ బి, జాయింట్ సెక్రటరీ ప్రీథుల్ కుమార్ కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో జాయింట్ సెక్రటరీ తో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర సంక్షేమ పథకాలు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీ.ఎం.కే.ఎస్.వై.), జల్ జీవన్ మిషన్ (జే.జే.ఎం.) స్కీమ్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా జాయింట్ సెక్రటరీ రెండు రోజుల పర్యటన కు వచ్చారని తెలిపారు. జిల్లా లో నీటిపారుదల పాలెం వాగు ప్రాజెక్ట్, ఆర్ డబ్ల్యూ ఎస్ విభాగం జిల్లా ఐ ఈ ఎస్ కన్సల్టెంట్ ఐ హెచ్ హెచ్ ఎల్ లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, విభజన షెడ్లు, స్వచ్ భారత్ పథకం, ఆయిల్ పామ్ మరియు మిరప ప్రాసెసింగ్ యూనిట్లుజిల్లాలో అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కలెక్టర్ జాయింట్ సెక్రటరీకి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఉద్యానవ శాఖ అధికారి సంజీవ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి మొదలైనా రైతాంగానికి విత్తనాలు, ఎరువులు,పురుగు మందులను సరఫరా చేయరా!!!

**- ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 04 (తెలంగాణ పత్రిక) తొలకరి వ్యవసాయం ప్రారంభమై ఇరవై రోజులు గడుస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, బ్యాంక్ రుణాలను,రైతు భరోసాను ఇవ్వకుండా రైతులను గాలికి వదిలేస్తున్నారని,ఇలాంటి పరిస్థితులలో రైతులు వ్యవసాయాన్ని సాగుచేయడం ఎలా సాధ్యం అని అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి ప్రశ్నించారు.ఏ ఐ కే ఎం ఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు రైతులకు సకాలంలో విత్తనాలు,ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 3 నుంచి 5 వరకు మండల,జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు,ధర్నాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం నాడు ఆలేరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్ష పతి మాట్లాడుతూ,తొలకరి వ్యవసాయ మాసం ప్రారంభం అయి ఇరవై రోజులు గడుస్తున్నప్పటికీ రైతాంగానికి కావల్సిన విత్తనాలు,ఎరువులు, పురుగు మందులను సరఫరా చేయకపోవడం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం అవుతుందని అన్నారు.ప్రతి యేటా రైతులకు ప్రైవేట్ కంపెనీల విత్తన వ్యాపారులు కల్తీ విత్తనాలను సరఫరా చేసి లక్షల రూపాయలను సంపాదిస్తూ రైతులను ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు.ప్రైవేట్ విత్తన వ్యాపారుల వద్ద కల్తీ విత్తనాలు పుష్కలంగా ఉంటే,ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం,కల్తీ నివారణ చర్యలు తీసుకోకుండా రైతులకు సకాలంలో సక్రమమైన విత్తనాలను అందించక పోవడం వ్యవసాయాన్ని,రైతాంగాన్ని దివాలా తీయించడమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి, జిల్లా కోశాధికారి బర్మ బాబు,పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య,మామిడాల బాల మల్లేష్,కర్రె స్వామి,తమ్మడి అంజయ్య,వంగాల నర్సింహారెడ్డి,గడ్డం మంకయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్, కల్లెపు చంద్రయ్య,కడకంచి సత్యనారాయణ, సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల,రాజీవ్ యువ వికాస్ పథకం ఎంపికలో అధికార పార్టీ నేతల జోక్యం ఏంటి?

**- అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో పాత్ర పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం..**
**- పేదలకు ఎప్పుడు అన్యాయమేనా..**
**- సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగెల్లి లక్ష్మారెడ్డి,అందె స్వామి..**

చిగురుమామిడి,జూన్ 4(తెలంగాణ పత్రిక): మండలంలోని అర్హులైన పేదలను ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడంలో,రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో కూడా అధికార పార్టీ నేతల జోక్యం తగదని,అధికార పార్టీ నేతలకు అండగా నిలుస్తూ అర్హులైన వారిని ఎంపిక చేయడంలో ఎంపీడీవో వైఖరి సరిగా లేదని ఎంపీడీవో పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి తెలిపారు.మంగళవారం సిపిఐ మండల సమితి కార్యాలయం అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం జరిగింది. విలేకరుల సమావేశంలో లక్ష్మారెడ్డి,స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నప్పటికీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో గ్రామ ప్రత్యేక అధికారితో వేసినప్పటికీ గ్రామసభలు నిర్వహించకుండా అధికారులు కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ వారికి అనుకూలమైన వారికే ఇండ్లు మంజూరు చేశారని,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదని, అనేకమందికి సొంత ఇండ్లు కూడా లేక కిరాయి ఇండ్లలో ఉంటున్నప్పటికీ వారికి మంజూరు చేయకపోవడం దారుణమని,ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కూడా గ్రామాల్లో ఇండ్లు ఇప్పిస్తామని కొంతమంది దళారులు లబ్ధిదారుల నుండి డబ్బులు కూడా డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుందని గ్రామాల్లో అధికారుల నియంత్రణ కొరబడిందని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం వల్ల గ్రామాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని,అనేకమంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటి పరిశీలన కోసం గత వారం రోజులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సెలక్షన్ల పేరుతో అర్ధరాత్రి దాకా మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులను తన చాంబర్ లో కూర్చోబెట్టుకొని సెలెక్షన్ చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఒక జిల్లా స్థాయి అధికారి మండలంలో ఉన్న అధికారులు ఎంపిక చేయకుండా ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేయడంపై అర్హులైన వారికి రాకుండా కాంగ్రెస్ అనుకూల వ్యక్తులకు మాత్రమే ఈ పథకం



వర్తించే అవకాశం ఉంది అని, పార్టీలకతీతంగా జరగాల్సిన ఎంపికలో అధికార పార్టీ నేతల హస్తము ఉండడం సరైంది కాదని,లబ్ధిదారుల ఎంపికపై, ఎంపీడీవో వ్యవహార శైలి పై జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో లకు ఫిర్యాదు చేస్తామని తీసుకోవాలని లక్ష్మారెడ్డి, స్వామి తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, రైతు సంఘం మండల కార్యదర్శి గోలి బాపురెడ్డి లు పాల్గొన్నారు.

## రేకొండ ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ

**- చోరీ జరిగిన ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు..**

చిగురుమామిడి,జూన్ 5(తెలంగాణ పత్రిక): జనసంచారం లేని,గ్రామ శివారుల్లో ఉన్న ఆలయాలను,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను టార్గెట్ చేస్తూ చిల్లర దొంగలు రెచ్చిపోతున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గుర్తుతెలియని దొంగలు మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడి ఆలయంలో దాదాపు 6సంవత్సరాలుగా ఉంటున్న 25తులాల వెండి,సంవత్సరం కాలంగా హుండీలో భక్తులు వేసిన ఆదాయం దాదాపు 10వేల రూపాయలతోపాటు అర్థతులం బంగారు బొట్టు పిల్లలను ఎత్తుకెళ్లినట్లు గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొంగతనం జరిగిన తీరును గమనించిన గౌడ సంఘం అధ్యక్షుడు పాకాల రమేష్ గౌడ్ వెంటనే చిగురుమామిడి పోలీసులకు సమాచారం అందించారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీ ముబారక్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలకు సంబంధించిన 40 మంది లబ్ధిదారులకు 11 లక్షల 65 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ )చెక్కుల పంపిణీ చేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు



ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పర్ష హన్మండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మరిశెట్టి తిరుపతి, మల్యాల రాజవీర్, అక్క పెల్లి బాలయ్య, కూడేల్లి ప్రవీణ్ కుమార్, ఎడబోయిన ప్రభాకర్, అజ్మీర్ భాస్కర్ నాయక్, నుశ్రత్తుల్లా, దేశెట్టి శేఖర్, బంగ్లా రాజుగౌడ్, సంగం రాజులు ,లక్కం నాంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారం కొరకే భూ భారతి చట్టం

సదాశివపేట, జూన్ 4, (తెలంగాణ పత్రిక ) బుధవారం ఎల్లారం గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారం చూపుతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పెన్షన్ల కొరకు దరఖాస్తులు స్వీకరించారుఅలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి , ఎంపీడీవో లక్ష్మీ , గ్రామ స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు , ఆర్ఐ గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, పంచాయతీ సెక్రెటరీ ప్రణయ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎల్లారం గ్రామస్తులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది




**- రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం**
**- బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4 కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారతీయ జనత పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ మరియు గత రబీ ఖరీఫ్ ప్రస్తుత సంవత్సరా ఖరీఫ్ పంటలకు రైతు భరోసా (రైతుబంధు) ఎకరాకు 6000 చొప్పున మూడు పంటలకు గాను 18వేల రూపాయలు రైతులకు మీరు బాకీ పడ్డ డబ్బులను వెంటనే చెల్లించాలని అంతే కాకుండా రైతు కూలీలకు మీరు ఇస్తానని చెప్పిన 12 వేల రూపాయలను వెంటనే అందించాలని చేతకాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట అశోక బిజెపి సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఎల్లెందర్ దేవేందర్ యాదవ్ ప్రశాంత్ రావు నరేష్ స్వామి దేవరాజు మోహన్ నర్సింలు రాజు రామచంద్రం ప్రభాకర్ నవీన్ అంజన్ రావు సంతోష్ శ్రీనివాస్ ఎల్లం రాజిరెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా రిటైర్డ్ ఎంఈఓ సాంఘిక సేవా కార్యకర్త రామరాజు జన్మదిన వేడుకలు





**- నిర్వహించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం సాంఘిక సేవ కార్యకర్త చెన్నమాధావుని రామరాజు పుట్టినరోజు సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం 1503వ.రోజు కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఎంఈఓ సాంఘిక సేవా కార్యకర్త చెన్నమాధవుని రామరాజు, పుట్టినరోజు సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించి అన్నార్తులకు అభాగ్యులకు కేకుతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.సన్మాన గ్రహీత సి.రామరాజు మాట్లాడుతూ మనం ఒక్కరోజు ఒక కార్యక్రమం చేయాలి అంటేనే ఎంతో ముందుగా ప్లాన్ చేసుకుంటాము. అలాంటిది కరోనా కష్టకాలంలో అన్నం దొరకని పేదలకు ఆహారం అందించడం అంతే కాకుండా ఆరోజు నుండి ఈరోజు వరకు 1503 రోజులుగా ఎండోచ్చినా, వానొచ్చినా ఆగకుండా మధ్యాహ్నం 12.30కి అన్నదానం చేయడం అభినందనీయమని అన్నదానానికి సహకారం అందిస్తున్న దాతలకు సేవా కార్యక్రమంలో పాల్గొని సేవలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. అంతే కాకుండా నేను కూడా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నందు సభ్యుడిగా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, తోట రాజు, సగ్గు రాహుల్, చెన్నమాధవుని రామరాజు సతీమణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



సదాశివపేట, జూన్ 4, ( తెలంగాణ పత్రిక )భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి నూతన రెవెన్యూ చట్టంరెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి.బుధవారం సదాశివపేట మండలం అంకేన పల్లి, లో భూ భారతి రెవెన్యు సదస్సులలో దరఖాస్తులను పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం -2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు జూన్ 3 వ తేదీ నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్ డి ఓ గ్రామస్తులకు వివరించారు.సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు,మండల వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు,ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని, అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని, గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చనని , అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారు గనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ సదస్సులో సదాశివపేట ఉప తహసీల్దార్ బాలరాజు, అంతయ్య, యాదగిరి, పంచాయితి సెక్రటరి జ్యోతి, ఆపరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటిని ఆదా చేయండి - భావి తరాలకు అందించండి

కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 4 - రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులనుసమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, కథలాపూర్ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని కథలాపూర్ మండలములో గల రైతువేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ సాగు నీటిని ఆదా చేయాలని తద్వారా భావి తరాలకు మనం నీటిని అందించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వరిలో ఆరు తడి పద్ధతిని పాటిస్తూ, వివిధ పంటలలో సూక్ష్మ నీటి పారుదల పద్ధతులు మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి-నేల తల్లి ఆరోగ్యాన్ని



కాపాడండి, రశీదులను భద్రపరచండి-కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండిబభావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి-సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండిబి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి. యోగిత ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి. యోగిత మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి. సంధ్య, శ్రీమతి. సుష్మ శ్రీ, మౌనిక, శ్రీ. శేఖర్ మరియు శ్రీ. హరీష్ మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జూలై 5, 6 తేదీలలో శ్రీ సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం






(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల లోని ప్రతిష్టాత్మక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శ్రీ అనంతలక్ష్మి సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జూలై 5, 6 తేదీలలో జరగనున్నాయి. ఈ వివరాలను శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం సిరిసిల్ల వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర విద్యాసాగర్ స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం భగవాన్, ధర్మకర్త ప్రయాకర్ రావు మధుసూదన్, సుంకపల్లి మధు స్వామి లతో కలిసి మీడియాకు బుధవారం వెల్లడించారు. మయూరగిరి పీఠాధితులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమశాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య స్వామి చేతులమీదుగా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 5వ తేదీ గురువారం ప్రతిష్టమూర్తులకు జలాధివాసం కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. 6 తేదీ శుక్రవారం ద్వార తోరణ పూజ, ధ్వజ కుంభ, చతుస్థానార్చన, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించబడతాయని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల పట్టణ భగవద్భక్తులందరూ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ఆర్థిక, శారీరక ,మానసిక సహాయ సహకారాలు అందించాలని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# వానకాలం పంటలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**- నకిలీ విత్తనాలపై జాగ్రత్త వహించాలి.**
**- సేంద్రీయ ఎరువులు వాడటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు.**

హుస్నాబాద్ ఆర్.సి ప్రతినిధి జూన్ 4 (తెలంగాణ పత్రిక)వానాకాలం పంటలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలని విత్తన రసీదును కచ్చితంగా పొందాలని అక్కన్నపేట మండల వ్యవసాయ అధికారి శ్రీలత అన్నారు బుదవారం వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు మండలంలోని గండిపల్లి గ్రామంలో పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వానకాలం సమాయత్తం గురించి, విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ,విత్తనాలు కొన్న తర్వాత రైతు కచ్చితంగా బిల్లు తీసుకోవాలని మరియు బిల్లు ప్రాముఖ్యత గురించి వివరించటం జరిగిందని, అదే విధంగా నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ మరియు మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగిందని, అలాగే వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటల సాగు గురించి ఎరువుల



యాజమాన్యం గురించి, అదే విధంగా పైన తెలిపిన పంటల అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగిందని, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారని ఆమె తెలిపారు. అలాగే ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మరియు ఎం కిసాన్ యాప్ ద్వారా వాతావరణ సూచనలను పొందవచ్చని తెలియజేశారు.

# తల్లాడ లో విత్తన షాపులు తనిఖీ..

తల్లాడ,( తెలంగాణ పత్రిక)జూన్-4తల్లాడ లో విత్తన షాపులు తనిఖీ చేసిన నూతన ఎస్సై మరియు అగ్రికల్చర్ ఏ.వో తాజుద్దీన్ వ్యవసాయ సీజన్ స్టార్ట్ అయిన సందర్భంగా మార్కెట్లో అనేక రకాల విత్తనాలు రావడం జరిగింది లైసెన్స్ ఉన్న కంపెనీ విత్తనాలు మాత్రమే షాపులో విక్రయించాలని షాప్ యజమానులకు మరియు డీలర్లకు ఏవో తాజుద్దీన్ మరియు ఎస్ఐ వెంకటకృష్ణ పలు సూచనలు ఇచ్చారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విత్తనాలు విక్రయించాలన్నారు నకిలీ విత్తనాలు మార్కెట్లోకి తీసుకొస్తే తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఏవో తాజుద్దీన్ డీలర్స్ యొక్క లైసెన్స్ మరియు వివిధ బిల్లులనుపరిశీలించారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**-మంచాల మండలానికి 93 కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ**

ఇబ్రహీంపట్నం జూన్ 04 (తెలంగాణ పత్రిక):-ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచాల మండలానికి చెందిన 93 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,గుండెమోని జయమ్మ,బైరిక రమాకాంత్ రెడ్డి,ప్రేమాకర్ రెడ్డి,చీమల జంగయ్య



యాదవ్,ఎడమ నరేందర్ రెడ్డి,జెనిగే వెంకటేష్,కావలి శ్రీనివాస్,మిద్దె శ్రీనివాస్ గౌడ్,కారింగుజంగయ్యగౌడ్,ముచ్చర్ల వెంకటేష్,మహేందర్,పెర్క మూర్తి,పల్లాటి జయానందం,ఎర్పుల రాజు,బాలు నాయక్,గజ్జి ఐలయ్య,గుడ్డిమల్ల చంద్రయ్య,బద్దుల బాలయ్య,మార సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు,కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638,ఎంటియు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న వలన అట్టి రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడవలసిందిగా కోరనైనది. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోఫ్బర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఎన్.రవీందర్ డిఎస్పీ,సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోఫ్బర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోలేటి ఓపెన్ క్యాస్టు భూ నిర్వాసితులకు సరి అయిన నష్టపరిహారం చెల్లించాలి

ఆసిఫాబాద్, జూన్ 04( తెలంగాణ పత్రిక) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం నూతనంగా ఏర్పాటు చేయనున్న చేయనున్న గోలేటి ఓపెన్ క్యాస్ట్ లో భూములు, ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులకు సరియైన నష్టపరిహారం చెల్లించాలని మంగళవారం హైదరాబాదులో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్ కు రైతులు వినతి పత్రాలు అందించారు గోలేటి ఓపెన్ కాస్ట్ ఏర్పాటుతో భూములు కోల్పోతున్న గోలేటి, సోనాపూర్ రైతులకు ఒక ఎకరానికి 60 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని భూ నిర్వాసిత కుటుంబాలలో ఒకరికి సింగరేణిలో శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు మార్కెట్ రేటు ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ గోలేటి గ్రామపంచాయతీ పరిధిలో ఒక ఎకరానికి 20 లక్షల వరకు ఉన్నప్పటికీ సింగరేణి, రెవెన్యూ అధికారులు కలిసి భూమి విలువ ఎకరానికి రెండు లక్షల ఇరువై ఐదు వేల రూపాయలు ఉంది అని చూపెడుతూ దీనికి రెండు రెట్లు అదనంగా చెల్లిస్తామని చెప్పి రైతులను మోసం చేయాలని చూస్తున్నారని ఆవేదన చెందారు సింగరేణి యాజమాన్యం కొంతమంది దళారులను నియమించుకొని భూమి కొలతలలో హెచ్చుతగ్గులు సృష్టిస్తూ కాస్తుదారు, పట్టాదారు, అటవీ భూమి



పేరుతో రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్ట పరిహారం అందించకుంటే రైతులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు రైతులకు అన్యాయం అన్యాయం చేయాలని చూస్తే సింగరేణి సంస్థకు భూములు ఇండ్లు ఇచ్చేది లేదని తెలిపారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ గోలేటి, సోనాపూర్ రైతులు కొమరం దొండె రావు శిడం తిరుపతి అరిగెల మధుకర్ గౌడ్ కొమరం భగవంతరావు కమ్మరి సదయ్య అనంతరావు నవీన్ లక్ష్మణ్ భుజంగరావు సాగర్ రమేష్ శ్రీనివాస్ శంకర్ పాల్గొన్నారు

# ముస్లిం దేశాల మద్దతు కోసం పాకిస్తాన్ యత్నం..!



లాహోర్,: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, భారత్?పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, దీని వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెలువడ్డాయి. భారత్ ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండగా, పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు అంతర్జాతీయ సహకారం కోరుతూ దౌత్యపరమైన ప్రయత్నాలు చేస్తున్నారు.పహల్గాంలోని బైసరన్ మైదానంలో జరిగిన ఈ దాడి, భారత్‌లోని పర్యాటకులపై లక్ష్యంగా సాగిన అత్యంత ఘోరమైన ఉగ్రదాడుల్లో ఒకటిగా నిలిచింది. ఈ దాడిని లష్కర్?ఎ?తొయిబా తో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సంస్థ తామే చేసినట్లు మొదట ప్రకటించినప్పటికీ, తర్వాత ఆ ప్రకటనను ఉపసంహరించుకుంది. ఈ దాడి వెనుక పాకిస్తాన్ సైన్యం మరియు ఉగ్రవాద సంస్థల సమన్వయం ఉన్నట్లు భారత గూఢచార సంస్థలు ఆరోపించాయి. ఈ ఘటన భారత్‌లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది, మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దీనికి గట్టి సమాధానం ఇవ్వాలని నిర్ణయించింది.

భారత్ ప్రతీకార చర్యలు దౌత్య చర్యలు: భారత్ పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను తెంచుకుంది, వాఘా సరిహద్దును మూసివేసింది, మరియు పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేసింది. సింధు నదీ ఒప్పందం రద్దు: 1960లో రూపొందిన సింధు నదీ ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకుంది, దీనిని పాకిస్తాన్ 'యుద్ధ చర్య'గా అభివర్ణించింది. సైనిక సన్నద్ధత: భారత సైన్యం సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉంటూ, లైన్ ఆఫ్ కంట్రోల్ (ఒనీఅ) వెంబడి పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు గట్టిగా స్పందిస్తోంది.

పాకిస్తాన్ భయాందోళన..: పహల్గాం దాడి తర్వాత భారత్ యొక్క కఠిన వైఖరి మరియు అంతర్జాతీయ మద్దతు పాకిస్తాన్‌ను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ యుద్ధాన్ని నివారించేందుకు వివిధ దేశాలతో దౌత్య సంప్రదింపులు జరుపుతున్నారు.ఐక్యరాజ్యసమితి: షరీఫ్ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్‌తో సంప్రదించి, భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వం చేయాలని కోరారు.గల్ఫ్ దేశాలు: సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), మరియు కువైట్ రాయబారులతో సమావేశాలు నిర్వహించి, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. షరీఫ్ సౌదీ అరేబియా రాయబారితో జరిగిన సమావేశంలో దక్షిణాసియాలో శాంతి కోసం పాకిస్తాన్ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

చైనా మరియు రష్యా: పాకిస్తాన్ ఈ రెండు దేశాలను సంప్రదించి, భారత్ యొక్క సంభావ్య దాడిని నిరోధించేందుకు సహకారం కోరింది. పాకిస్తాన్ ఈ దాడిపై నిష్పక్షపాత విచారణ కోసం కూడా పిలుపునిచ్చింది. భారత్ నుంచి సంభావ్య దాడిని ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ సైన్యం రక్షణాత్మక చర్యలను చేపట్టింది. లష్కర్?ఎ?తొయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు అదనపు భద్రత కల్పించడం, ఔ?ఇ వెంబడి సైనిక సన్నద్ధతను పెంచడం, మరియు సరిహద్దు ప్రాంతాల్‌ఆహార సరఫరా నిల్వలను పెంచడం వంటి చర్యలు తీసుకుంది.పహల్గాం దాడిని అనేక దేశాలు ఖండించాయి, మరియు భారత్ యొక్క ప్రతీకార చర్యలకు మద్దతు ప్రకటించాయి. ఈ ఘటన అంతర్జాతీయంగా పాకిస్తాన్‌ను ఒంటరిగా నిలబెట్టింది.భారత్‌కు మద్దతు ప్రకటించిన దేశాలు అమెరికా: యుఎస్ స్టేట్ సెక్రటరీ మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో సంప్రదించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. అమెరికా భారత్ యొక్క 'స్వీయ రక్షణ హక్కు'ను గుర్తించింది.యూరోపియన్ దేశాలు: యూకె, డెన్మార్క్, మరియు స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ దాడిని ఖండించాయి మరియు భారత్‌తో సహకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి.ఆసియా దేశాలు: దక్షిణ కొరియా జపాన్ భారత్ యొక్క 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శూన్య సహనం' విధానాన్ని సమర్థించాయి.

పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే దేశాలు చైనా: భారత్?పాకిస్తాన్ సంబంధాల్లో చైనా సంప్రదాయకంగా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తోంది. పహల్గాం దాడి సందర్భంగా కూడా చైనా పాకిస్తాన్‌కు రాజకీయ మద్దతు అందించే అవకాశం ఉంది.టర్కీ మరియు అజర్బైజాన్: ఈ రెండు దేశాలు కాశ్మీర్ విషయంలో గతంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించాయి మరియు ఈ సందర్భంలో కూడా అండగా నిలిచే సూచనలు ఉన్నాయి.బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో ఇటీవలి రాజకీయ సంక్షోభం తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు వ్యతిరేకంగా వైఖరి అవలంబిస్తోంది. ఈ నేపథ్యంలో, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వవచ్చని అంతర్జాతీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం..: బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన రాజకీయ అస్థిరత తర్వాత, ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం భారత్‌తో సంబంధాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తూ, పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను పెంచుకుంటోంది. బంగ్లాదేశ్ యొక్క ఈ కొత్త వైఖరి భారత్?పాకిస్తాన్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్‌కు రాజకీయ ప్రయోజనం చేకూర్చవచ్చు. అయితే, బంగ్లాదేశ్ యొక్క ఆర్థిక మరియు రాజకీయ అస్థిరత దీనిని పరిమితం చేయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పహల్గాం దాడి భారత్?పాకిస్తాన్ మధ్య యుద్ధ సంభావ్యతను పెంచినప్పటికీ, రెండు దేశాలూ అణ్వాయుధ శక్తులు కావడం వల్ల జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.భారత్ యొక్క గత ప్రతీకార చర్యలు (2016లో ఉరి, 2019లో పుల్వామా) సర్జికల్ స్ట్రైక్‌లు మరియు ఎయిర్‌స్ట్రైక్‌ల రూపంలో ఉన్నాయి. పహల్గాం దాడి కూడా ఇలాంటి ప్రతీకార చర్యలకు దారితీయవచ్చు.పాకిస్తాన్‌సైన్యం ఈదాడిని దేశీయ రాజకీయ సంక్షోభం నుండిదష్టిమళ్లించేందుకు ఉపయోగించుకున్నట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి.అమెరికా,ఐక్యరాజ్యసమితి,మరియుగల్ఫ్ దేశాలు రెండు దేశాలను శాంతియుత సంప్రదింపులకు ప్రోత్సహిస్తున్నాయి.చైనా మరియు రష్యా వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, అవి కూడా ఓపెన్ యుద్ధాన్ని నివారించేందుకు ఒత్తిడి చేయవచ్చు.

# లొకేషన్‌కి వచ్చిన వీరమల్లు



పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమాకోసం ఆయన అభిమానులే కాదు, అందరు హీరోల అభిమానులూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రెండు భాగాలుగా దర్శకుడు జ్యోతికృష్ణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తొలి పార్ట్ షూట్ దాదాపు పూర్తి కావచ్చింది. పవన్‌కల్యాణ్‌పై నాలుగు రోజుల షూట్ మాత్రమే బ్యాలన్స్ ఉంది. అయితే.. ఆ నాలుగు రోజులకే ఆయన ఇన్నాళ్లూ టైమ్ కేటాయించలేకపోయారు.

అయితే.. ఎట్టకేలకు పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సెట్‌లోకి ఎంట్రీ ఇచ్చారని తెలుస్తున్నది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ షూట్‌తో చిత్రీకరణ మొత్తం పూర్తవుతుందట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసి త్వరలోనే సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.

చారిత్రక పాత్రలతో కూడిన ఫిక్షన్ కథతో ఈ సినిమా రూపొందుతోంది. గోల్కొండ నవాబు కులీ కుతుబ్‌షా, మొఘల్ సామ్రాజ్య చక్రవర్తి ఔరంగజేబు పాత్రలు కథలో కీలకం కానున్నాయట. ఇందులో పవన్‌కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రలో కనిపిస్తారట. ఈ సినిమా కథ కోహినూర్ వజ్రం చుట్టూ తిరుగుతుందని సమాచారం. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్,నర్గీస్ ఫక్రీ,నోరా ఫతేహీ,సునీల్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈచిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్, నిర్మాత: ఏ.దయాకర్‌రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం,నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

# తమ్ముడు వచ్చేస్తున్నాడు

నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'తమ్ముడు'. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం జూలై 4న విడుదల కానుంది. ఆదివారం దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ డేట్‌ని మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఓస్పెషల్ వీడియోను కూడా విడుదల చేశారు. ఇక ఈ వీడియో విషయాని కొస్తే.. సినిమాలోని ప్రధాన తారలైన స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, సీనియర్ నటి లయ,బేబీ శ్రీరామ్ ఆదిత్య ఒక్కొక్కరుగా దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు.వీరంతా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పేందుకే తన దగ్గరకు వస్తున్నారని శ్రీరామ్ వేణు అనుకుంటారు. కానీ వాళ్లు 'తమ్ముడు' రిలీజ్ ఎప్పుడు? ప్రమోషన్స్ ఎప్పుడు స్టార్ట్ చేస్తారు? అంటూ శ్రీరామ్ వేణుపై ప్రశ్నలను సంధిస్తారు. సుదీర్ఘ విరామం తర్వాతమళ్లీ రీఎంట్రీ ఇస్తున్న లయ.. తనపోస్టర్ కూడా రిలీజ్ చేయలేదని, తనకు రిలీజ్ డేట్ కూడా చెప్పలేదని వాపోతుంది.



# బుజ్జి కన్నా అని పిలిచారు!



తమిళ చిత్రం 'లవ్‌టుడే' ద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువైంది కథానాయిక ఇవానా. 'సింగిల్' చిత్రంతో ఈ భామ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నది. శ్రీవిష్ణు హీరోగా కార్తీక్‌రాజు దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఇవానా విలేకరు లతో ముచ్చటించింది. గీతా ఆర్ట్స్ వంటి పేరొందిన సంస్థ ద్వారా తెలుగు తెరకు పరిచయం కావడం ఆనందంగా ఉందని చెప్పింది. ఈ సినిమాలో తాను డ్యాన్సర్ హరిణి పాత్రలో కనిపిస్తానని, అందరితో సరదాగా ఉంటూ కుటుంబం కోసం, తను ప్రేమించిన వారికోసం ఏం చేయడానికైనా సిద్ధపడే అమ్మాయిగా తన క్యారెక్టర్ భిన్న పార్శ్వాల్లో సాగుతుందని తెలిపింది. 'ఫుల్‌లెంగ్త్ ఫన్ మూవీ ఇది. ఫ్యామిలీతో హాయిగా ఎంజాయ్ చేసేలా ఉంటుంది. తెలుగు చాలా బ్యూటీఫుల్ లాంగ్వేజ్. ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి ప్రయత్నించా. శ్రీవిష్ణు చాలా సహాయం చేశారు' అని ఇవానా చెప్పింది. ఈ సినిమా ప్రెస్‌మీట్ సందర్భంలో అక్కడికొచ్చిన అభిమానులు 'లవ్‌టుడే'లో తన క్యారెక్టర్ నేమ్ అయిన బుజ్జి పేరుతో 'బుజ్జి కన్నా' అని పిలవడం ఆనందాన్నిచ్చిందని, పాత్ర పేరును గుర్తుపెట్టుకొని పిలవడానికి మించిన ఆనందం ఓ నటికి మరొకటి ఉండదని తెలిపింది. 'రియల్ లైఫ్‌కి రిలేట్ అయ్యే పాత్రలు చేయాలన్నది నటిగా నా లక్ష్యం. ప్రస్తుతం పీజీ చేస్తున్నా. ఓవైపు చదువుకుంటూనే సినిమాల్లో నటిస్తున్నా. తెలుగు, తమిళంలో మంచి ఆఫర్లొస్తున్నాయి' అని ఇవానా చెప్పింది.


# 24 గంటల్లో దోపిడీ కేసును చేధించిన వేములవాడ పట్టణ పోలీసులు

**దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందుతులు అరెస్ట్ , రిమాండ్ కి తరలింపు.**

**09 గ్రాముల బంగారం,ఒక గ్యారెంటీ చైను, ఒక కత్తి, ఆటో, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**





వేములవాడ, జూన్, 04, తెలంగాణ పత్రిక ఈనాయత్ నగర్ గ్రామం కమ్మర్పల్లి మండలం నిజామాబాద్ జిల్లాకు చెందిన బడవత్ తిమ్మి, భర్త, మనోహర్ అనే మహిళ తేదీ 01-06-2025 రోజున వేములవాడ దైవదర్శనానికి రాత్రి సుమారు 7:30 గంటలకు రాగా, తిప్పాపూర్ బస్టాండ్ ముందు ఆటో స్టాండ్ వద్ద ఒక వ్యక్తి నిలబడి ఆమెను మీ బంధువులు గుడి వద్ద ఉన్నారని నాకు తెలుసని మిమ్మల్ని గుడి వద్దకు తీసుకు వెళ్తానని మాయమాటలతో నమ్మించి ఆమెను తన ఆటోలో ఎక్కించుకొని వేములవాడలోని చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ్మ టెంపుల్ ప్రాంతానికి తీసుకువెళ్లి, అక్కడ ఎవరు లేని సమయంలో ఆమెను కత్తి తో బెదిరించి ఆమె మెడలో నుండి బంగారు ఆభరణాలైన 3 గ్రాముల పుస్తెలు,4 గ్రాముల చెవి కమ్మలు,2 గ్రాముల మాటీలు మరియు ఒక గ్యారెంటెడ్ చైను మరియు పరుసులో ఉన్న నగదు డబ్బులు సుమారు 3000 రూపాయలు ఆమె నుండి దోపిడీ చేసుకొని పారిపోగా,తేదీ 03-06-2025 రోజున బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా తేదీ 04.06.2025 రోజున సంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడు అయిన బోదాసు అశోక్ గ్రామం, ఎల్లంపేట, కామారెడ్డి అనునతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి దోపిడి చేసిన బంగారు ఆభరణాలను కొన్ని తనవద్ద ఉంచుకొని మిగతావి తన స్నేహితుడు అయిన బొమ్మిడి గణేష్ వద్ద దాచి పెట్టినానని తెలుపగా ఇద్దరు వ్యక్తులను ఈ రోజు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3 గ్రాముల పుస్తెలు,4 గ్రాముల చెవి కమ్మలు, 2 గ్రాముల మాటీలు,ఒక రోల్డ్ గోల్డ్ చైన్, ఒక కత్తి, రెండు సెల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీన పరుచుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది తెలిపారు. నిందితుడు అయిన బోదాసు అశోక్, గ్రామం, ఎల్లంపేట, కామారెడ్డి గతంలో కూడా ఏల సురేందర్, తండ్రి, దేవయ్య, 45 సంవత్సరాలు, కులం, మాదిగ, గ్రామం, తుర్నాల,సిద్దిపేట జిల్లా. అను అతనిని కూడా నమ్మించి తిప్పాపూర్ బస్ స్టాండ్ వద్ద నుండి ఏటీఎం కు వెళ్ళి వస్తానని అతని బజాజ్ పల్సర్ బండి ని కూడా దొంగిలించినాడు. నిందితులను 24 గంటలలో పట్టుకున్న వేములవాడ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,హెడ్ కానిస్టేబుల్ లత,కానిస్టేబుల్ లు గోపాల్, సమీయుద్దీన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు నిందుతుల వివరాలు. సమయంలో ఏ వన్, బోదాసు అశోక్, తండ్రి పేరు రాములు, 33 ఇయర్స్, కులం, వడ్డెర, గ్రామం, ఎల్లంపేట, అన్నారం, మాచారెడ్డి మండలం కామారెడ్డి జిల్లా ప్రస్తుత నివాసం బాలానగర్, వేములవాడ టౌన్ . ఎ టు, బొమ్మిడి గణేష్, తండ్రి బాలయ్య, 25 సంవత్సరాలు, కులం,మేదర. గ్రామం, రేకుర్తి, కొత్తపల్లి మండలం కరీంనగర్ జిల్లా ప్రస్తుత నివాసం జాతర గ్రౌండ్, వేములవాడ టౌన్ .ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.

# విశ్వంభరలో అవనిగా..

త్రిష కథానాయికగా మారి 23ఏండ్లు. స్టార్ హీరోయిన్‌గా ఇంకా సత్తా చాటుతూనే ఉన్నారు త్రిష. హీరోయిన్లలో ఇంతటి లాంగ్విటీ చాలా అరుదు. ఈ విషయంలో త్రిష నిజంగా గ్రేట్. అగ్ర కథానాయకుడు చిరంజీవి హీరోగా రూపొందుతోన్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రం 'విశ్వంభర'లో త్రిష కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం త్రిష పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'విశ్వంభర'లో తాను పోషిస్తున్న అవని పాత్రను పరిచయం చేస్తూ ఓ స్టిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. రాజసం ఉట్టిపడేలా చీరకట్టులో మెరిసిపోతూ త్రిషఈ స్టిల్‌లో కనిపించారు. ఈ సినిమాలో త్రిష పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈసినిమా రూపొందుతున్నదని, విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందించబోతున్నదని మేకర్స్ తెలిపారు. అశికా రంగనాథ్ మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో కునాల్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈచిత్రానికి కెమెరా: చోటా కె. నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, నిర్మాణం: యూవి క్రియేషన్స్.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# కుమార్తె శ్రీ వైష్ణవి జన్మదినం సందర్భంగా రక్తదానం

## రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందన..



కామారెడ్డి, జూన్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ వారి కుమార్తె శ్రీ వైష్ణవి 11వ పుట్టినరోజు సందర్భంగా 27 వ సారి రక్తదానం చేయడం అభినందనీయమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రెండుసార్లు సంవత్సరంలో రక్తదానం చేసే వారికి గుండె జబ్బు, క్యాన్సర్,కొలెస్ట్రాల్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఇటీవల వెల్లడించిన పరిశీలనలో తెలియజేయడం జరిగిందని అన్నారు.కుటుంబ సభ్యుల జన్మదినాలకు,మహనీయుల జయంతి వర్ధంతి లకు రక్తదానం చేయడానికి ముందుకురావాలని అన్నారు.కుమార్తె జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాత లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలిపారు

# మోపాల్ మండలంలో బాలికపై అత్యాచారయత్నం :ఫోక్సో కేసు నమోదు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 04 బుధవారం...మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన మోపాల్ మండలంలోని ఒక గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. (15) సంవత్సరాల బాలికపై (17) సంవత్సరాల బాలుడు మంగళవారం అర్ధరాత్రి అత్యాచార యత్నానికి పాల్పడుతుండగా బాలిక కేకలు వేయగా,పక్కనే నిద్రిస్తున్న తల్లి నిద్ర లేవడంతో బాలుడు పారిపోయాడు.వెంటనే మోపాల్ పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాలికను వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారని సమాచారం. బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 4:భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఇస్తా అని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి బోనస్ ఇవ్వనందున వెంటనే రైతుల ఖాతాలో బోనస్ వేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో %వీ=ా% గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, పిడుగు ఆనంద్ రెడ్డి,గాందారి శ్రీనివాస్,కంటే రాజం, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, గడ్డం జీవన్ రెడ్డి,తెడ్డు మహేష్,కోరుట్ల రాజేష్,అన్నం మహేష్,గంగమల్లయ్య, శాంతారం పాల్గొన్నారు.

# నాలుగవ వర్ధంతి సభకు హాజరై సంతాపం తెలిపిన మాల మహానాడు నాయకులు

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 4). ఖమ్మం జిల్లా కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ కి చెందిన దామాల అనసూయమ్మ నాలుగవ వర్ధంతిసభకు హాజరై అనసూయమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్. ఈ సందర్భంగా అనసూయమ్మ కుమారుడైన దామాల వెంకటేశ్వర్లుని పరామర్శించారు ఈ కార్యక్రమంలో జమ్మి వీరబాబు కరాటే వేణు కామ ప్రభాకర్ గండ మల్ల ఆంజనేయులు సైదులు నారుమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి జూన్ 4 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అపరిష్కృతంగా వున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, %ఙజమీా% మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు, ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి,దరఖాస్తులు చేపట్టడం, జరుగుతున్నది. అందులో భాగంగా పాల్వంచ పట్టణం పరిధిలోని పాత పాల్వంచలో గ్రామ సదస్సు, జరిపారు. సదస్సులో,కొత్వాల, పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న,విషయాన్నీ గ్రహించిన,కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి ని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంలి అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,



రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,లకు,కొత్వాల, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి, రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, కందుకూరి రాము, మాలోత్ కోటినాయక్, కరీం, మాదిరాజు మధు, ఖాజామియ, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వ సహకారంతో వాణిజ్య పంటలను సాగు చేస్తున్నాను

కామారెడ్డి ,జూన్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో దళిత రైతు వాణిజ్య పంటలను సాగుచేస్తూ అధిక లాభాలను పొందుతున్నాడు. ఈ విషయమై ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ అనుముల రాజయ్య బీసీ నాయకులు సాయ గౌడ్ గారు తన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించాలని రైతు రాజు కోరారు.ఆయన కోరిక మేరకు బుధవారం ఉదయం వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతు చేస్తున్న కృషిని అభినందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడ్ని నిజం చేసిన రైతును చూసి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగా కార్యకర్తగా దీర్ఘకాలిక పంటలను సాగు చేస్తూ లాభాలు రాక నిత్యం అనేక బాధలతో రాజు కాలం వెళ్లదీసేవాడు. అయితే కెసిఆర్ ప్రకటనకు స్ఫూర్తి పొందిన రాజు 90 శాతం సబ్సిడీపై పాలీ హౌస్ పొంది తన పంట చేన్లో నిర్మించుకున్నాడు. ఆనాటి నుండి వాణిజ్య పంటలను సాగు చేయడం ప్రారంభించారు. పాలీ హౌస్ కాకుండా తనకున్న ఎనిమిది ఎకరాల పంట పొలాల్లో ఇతర పంటలను సాగు చేయడం మానేసి వాణిజ్య పంటలైన టమాట సాగుచేసి అధిక లాభాలను పొందుతున్నానని తెలిపాడు.ఆయన వ్యవసాయం చేయడమే కాకుండా తనకు మిత్రులైన పలు గ్రామాల్లోని యువకులను కూడా ప్రోత్సహించి వాణిజ్య పంటలు సాగు చేయాలని ఒక మార్గదర్శక మారడం



అభినందనీయమని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు అన్నారు.ఇప్పుడు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన టమాటా రాజు అని పేరు తెచ్చుకున్న యువకుడు జోరుగా పంటలు పండిస్తున్నారు. యువకులు వ్యవసాయని నమ్ముకొని వాణిజ పంటలు సాగు చేసి పలువురికి ఉపాధి కల్పించాలని రాజు ఈ సందర్భంగా తెలిపారు. తన వ్యవసాయ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు చూపించి ఏ విధంగా సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. మండలంలోని యువకులు వ్యవసాయం వైపు దృష్టి పెట్టి రాజును ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు కోరారు. ఏది ఏమైనా కెసిఆర్ స్ఫూర్తితో తెలంగాణలో వ్యవసాయ రంగమే పూర్తిగా మారిపోయింది అని యువకుడైన రైతు రాజు వివరించారు.

# భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..




హుజురాబాద్ జూన్ 04 (తెలంగాణ పత్రిక) జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, తహసిల్దార్ కనకయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కొరకే భూభారతి చట్టం

## ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ సాంబశివుడు

కల్లూరు, జూన్ 04(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతుల, భూమి యజమానులసమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చారని ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ అన్నారు . భూభారతి చట్టం పై రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం కల్లూరు రైతు వేదికలో తాసిల్దార్ పులి సాంబశివుడు అధ్యక్షతన ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు లో ఏం సి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో రైతులు వద్ద నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తారని తెలిపారు. సదస్సులు అనంతరం ఆన్ లైన్ లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. 2020 అక్టోబర్ ముందు సాదా బై నామలో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలిస్తున్నట్లు ,ఈ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు అనంతరం పరిష్కార మార్గాలు చూపిస్తామని



పేర్కొన్నారు. రైతుల సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వెంటనే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించవచ్చునిఆమె తెలిపారు. కల్లూరు రెవెన్యూ పరిధి నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని దరఖాస్తులు సమర్పించారు .ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ, జూన్, 04, తెలంగాణ పత్రిక.ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 65 మంది లబ్ధదారులకు 28 లక్షల 48 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉ





ండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేత





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి ):- మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని బావురుగోండ గ్రామంలో, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, పంచాయతీ కార్యదర్శి అల్లెం కృష్ణవేణి, గంగారం మండల మాజీ వైస్ ఎంపీపీ ల చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యుత్ అధ్యక్షుడు ముడిగ విజయ్ కుమార్, బావురుగొండ మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ముడిగ పోతయ్య, మాజీ ఉపసర్పంచ్ వజ్జ సారయ్య, ఈసం సమ్మయ్య, మేడ వినోద, పాపయ్య, ఈసం శ్యామల, సూర పాపయ్య, ముడిగ వెంకటయ్య, ఈక రవికుమార్, ముడిగ సుదీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు నెలల నుండి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ టేలర్ లోనే మూలుగుతున్న చెత్త



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, జంగవాని గూడెం (రాంపురం) గ్రామ పంచాయతీలో గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీలో ఉంటున్న చెత్త. ఎవరూ పట్టించుకోకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ల అలసత్వానికి ఆనవాలు. పలుమార్లు గ్రామ ప్రజలు ఫిర్యాదులు చేసిన, దున్నపోతు మీద వాన పడినట్లుగా పట్టించుకోని ప్రభుత్వ ఉన్నతాధికారుల తీరు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి తక్షణమే స్పందించి, గ్రామపంచాయతీలో నిలువజేసిన చెత్తను తొలగించే విధంగా చొరవ చూపాలని, దీని దుర్వాసన, రోగాల భారీ నుండి ప్రజలను కాపాడాలని, తక్షణమే వీరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, విద్యావంతులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రామాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 4:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట మల్లారెడ్డిపేట గ్రామాలలో బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి రెండు గ్రామాలలో రైతులు నుండి 152 వినతి పత్రాలు వచ్చాయని తాహసిల్దార్ మారుతి రెడ్డి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు నిర్వహించిన అధికారులు

దుబ్బాక ప్రతినిధి, జూన్04(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పై ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన్నట్లు బుదవారం తొగుట మండల స్థానిక తహశిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ మండలంలోని పెద్ద మాసన్ పల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రెండు గ్రామాలలో కలిపి పలు సమస్యలపై 131 దరఖాస్తులు వచ్చాయన్నారు. అధిక సంఖ్యలో మిస్సింగ్ సర్వే నంబర్లు 31 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలంలో భూమి సమస్యలు ఉన్నవారు ఆ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినప్పుడు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రావణి, అర్ఐ అశోక్ రాజు, ఎఎస్ఓ శంకర్ రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యోగి ఆదిత్యనాథ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరపండి



సత్తుపల్లి, జూన్ 04 (తెలంగాణ పత్రిక)నేడు జరగబోయే విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ పీఠాధిపతులు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పుట్టినరోజు వేడుకలు విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించాలని విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణ భారత ఇంచార్జ్ మద్దిశెట్టి స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 04 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే మట్టా కుటుంబ వ్యక్తి గత సహాయకుడు విరివాడ అజయ్ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో ఎమ్యెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఆశీర్వదించారు. అలాగే సత్తుపల్లి పట్టణం, మసీద్ రోడ్ లో పెద్దలు వేములపల్లి బాలకృష్ణ కూతురు వివాహం సందర్భంగా మంగళ స్నానం వేడుక కార్యక్రమం లో ఎమ్యెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు..

## నడిపల్లి వెంకటేశ్వరరావుకు నివాళు లర్పించిన డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, జూన్ 04 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, మర్లపాడు గ్రామానికి చెందిన కీ.శే నడిపల్లి వెంకటేశ్వరరావు (పెద్దబాబు) దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక...

ఎల్లారెడ్డి, జూన్4(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆదేశానుసారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులుగా జైపాల్ రెడ్డి,ప్రవీన్,సాగర్,గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శులుగా భూంరావు,చక్రధర్ గౌడ్, కార్యదర్శులుగా రమేష్ రెడ్డి,గంగాధర్,సాయి కుమార్,రజితలను,ట్రెజరీ నరేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజచేసిన నాయకులు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక జూన్ 04 జహీరాబాద్. మండల పరిధిలోని సత్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు నర్సింలు పంచాయతీ కార్యదర్శి సంగమేష్ యువ నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై ఎగరాలి

సత్తుపల్లి, జూన్ 04 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై ఎగరాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలో పలు వార్డుల్లో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ లు చేశారు. సత్తుపల్లి పట్టణంలో 1, 2,3,4,17 వ వార్డు ల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేసిన పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలన్నారు. అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రజలు కష్ట సుఖాల్లో తోడు, నీడగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, గోలి శ్రీనివాస్ రెడ్డి, కమల్ భాష, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# వ్యత్యాసం... 70 కేజీలు కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు

కల్లూరు జూన్ 4 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామపంచాయతీలో రేషన్ షాప్ నెంబర్ 30 నందు రేషన్ బియ్యాన్ని అక్రమ పద్ధతిలో కొనుగోలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తాహశీల్దార్ సత్యనారాయణ, స్థానిక యస్ఐ డి హరిత, టాస్క్ ఫోర్స్ ఏఎస్ఐ జి కృష్ణ, పోలీసు సిబ్బంది బుధవారం రేషన్ షాపును తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ అనంతరం అధికారులు మీడియాతో మాట్లాడుతూ రేషన్ షాప్ స్టాక్ లో 70 కేజీలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. జూన్ మూడవ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో రేషన్ షాపులో అదనపు రేషన్ బియ్యం నిల్వ ఉంచారని సమాచారం అందడంతో స్థానిక యస్ఐ డి,హరిత యర్ర బోయినపల్లి గ్రామానికి చేరుకుని సంబంధిత రేషన్ దుకాణాన్ని సీజ్ చేయడం జరిగింది. జూన్ 4వ తేదీ బుధవారం సివిల్ సప్లై అధికారులు, అధికారులు మరియు ప్రజల సమక్షంలో దుకాణంలోని బియ్యాన్ని స్థానిక కూలీల ద్వారా బయటకు తరలించి రికార్డు పరమైన నిల్వలను, ప్రస్తుతం ఉన్న స్టాక్ ను పరిశీలించగా 70 కేజీలు తక్కువగా ఉన్నట్లు తేలిందని తెలిపారు. నిల్వలో తక్కువ ఉన్నందుకు గాను కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# బడిబాట 2025-26 ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక తో విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



ఏటూరునాగారం(ములుగు ) జూన్4 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం జూన్ 6వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో షెడ్యూల్ను అనుసరించి రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమం విజయవంతం మరియు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు మండల విద్యాశాఖ అధికారులు మరియు విద్యాశాఖ సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది. జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో మరియు గ్రామస్థాయిలో అనుబంధ శాఖలలో ఉన్న అధికారులు మరియు సిబ్బందితో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి పాఠశాలకు సంబంధించిన విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను సంబంధిత శాఖల సహకారంతో అప్డేట్ చేసుకోవాలి. ముఖ్యంగా క్యాచ్ మెంట్ ఏరియా ,తమ హేబిటేషన్లో ఉన్నటువంటి తమ పాఠశాలకు వచ్చే బడిఈడు పిల్లల వివరాలను సేకరించాలి. డ్రాప్ అవుట్స్, ఓ ఎస్ ఈ ఉన్నట్లయితే వారి వివరాలను కూడా సేకరించుకోవాలి. ఉల్లాస్ కార్యక్రమం అమలు మరియు టాస్ లో భాగంగాలి బడిబాట నిర్వహణలో ఇంటింటి సర్వే చేస్తున్నప్పుడు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యుల వివరాలను కూడా సేకరించాలి. జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలలో ఉల్లాస్ కమిటీలు ఏర్పాటు చేయబడినవి. భవిష్యత్తులో నిరక్షరాస్యులుఅయినటువంటి వయోజనులనుఅక్షరాస్యులుగా మార్చుటలో ఈ కమిటీలు తమ పాత్ర నిర్వహించడం జరుగుతుంది. బడిబాట నిర్వహించడానికి కావలసిన ఫ్లెక్స్ లు, కరపత్రములు, వాల్ పోస్టర్స్ , పోర్టబుల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి. అలా ప్రతి పాఠశాల యొక్క టార్గెట్ గ్రూపును ఐడెంటిఫై చేసుకొని, వారి గృహాలను, తల్లిదండ్రులనుసందర్శించడానికి రోజువారి కార్యాచరణను తయారు చేసుకోవాలి. బడిబాటలోఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రధానోపాధ్యాయులుతమఉపాధ్యాయులందరితో కోఆర్డినేట్ చేసుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా పూర్వపు విద్యార్థులు, ఎన్జీవోలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల యొక్క సహకారం కూడా తీసుకోవాలి. ఆరోజున ఎంతమంది తల్లిదండ్రులను కలవాలో ముందుగా అనుకొని వారి అడ్రస్ లు ఫోన్ నెంబర్లు కూడా తెలుసుకుని వీలైతే ఫోన్ ద్వారా వారికి ముందస్తు సమాచారం అందించి అందరూ కలిసి వెళ్లాలి. ముఖ్యంగా బడిబాట నిర్వహించడానికి కంటే ముందుగానే మన ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని, పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్రంలో ప్రింట్ చేయించుకుని వాటిని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలి.

# సీపీఐ 20 వ మహాసభను జయప్రదం చేయండి

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు

చర్ల జూన్ 03( తెలంగాణ పత్రిక)భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావుచర్ల కేంద్రంలో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయం సమీపంలో మండల కౌన్సిల్ సమావేశం నూప తిరుపతి రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూన్ 10వ తేదీ మంగళవారం సీపీఐ 20వ మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇది మనందరి బాధ్యత ఆనిఅన్నారు. సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనేక పోరాటాలు నిర్వహించి, ఆ పోరాట ఫలితాలను పేద ప్రజలకు దక్కించిన చరిత్ర కలిగిన పార్టీ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని, ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి ఉండ లేదన్నారు. ప్రజలలో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహించినది సిపిఐ పార్టీ అని, భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిందన్నారు. 10 లక్షల ఎకరాల భూస్వాముల భూములను పేదలకు పంచి పెట్టిందని, మన చర్ల మండల ప్రాంతంలో అనేక గ్రామాల్లో సిపిఐ పార్టీ పోరాట ఫలితంగా పేదలకు ఇండ్ల స్థలాలు, పోడు భూములు దక్కాయని, వాటిని సాగు చేస్తూ తద్వారా వాటి ఫలాలు అనుభవిస్తున్నారని అన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పోడు వివాదాలు కొనసాగుతున్నాయని, వాటి పట్టాల కోసం పోరాటాలు నిర్వహించాలని, సాగునీటి చెక్ డ్యాములు, రోడ్లు, వలస ఆదివాసుల కుల సర్టిఫికెట్లు, పోడు పట్టాలు ఇంకా అనేక మౌలిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం



మహాసభలో చర్చించేందుకే. జూన్ 10న మండల మహాసభ జరుగుతుందని, సీపీఐ 20వ మండల మహాసభకు మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ సభ్యులు, పార్టీ ప్రజా సంఘాలు, సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు మండల కార్యదర్శి నూప పోతయ్యా, పాలంచ రామారావు, చల్ల లక్ష్మీనారాయణ, ఉప్పులూరి నాగరాజు, కోడి రెక్కల రాజారావు, కోట శంకర్, పాలెం సత్యనారాయణ, మునిగిల రామారావు, మునిగల భద్రం, పూజారి రాము, మడివి దేవయ్య, ఎలకమ్ రామయ్య, సబ్కా ఎర్రయ్య, సోడి కన్నయ్య, కాకర్ల అన్న సూర్య, పయ్యావుల జయమ్మ, పోడియం ఆదిలక్ష్మి, పూజారి లక్ష్మి, మోట్ల ఆదిలక్ష్మి, నూప రాము, కట్ట ముత్తయ్య, సోడి జోగయ్య, సూదుల నరసయ్య, కోటి ముత్యాలరావు, మంగమ్మ, నరసమ్మ, భద్రం, వసంత్, ప్రశాంత్, అన్నపూర్ణ, పద్మ, వామన రావు, రామకృష్ణ, తులసి, రజని, ముద్దయ్య, బాలరాజు, నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వరరావు, రామ్మూర్తి, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో విత్తనాల, పురుగుమందుల దుకాణాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ టీం



వేములవాడ, జూన్,04, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో విత్తనాలు ఎరువులు, పురుగుమందులు దుకాణాలను ఆకస్మికంగా టాస్కోఫర్స్ టీం తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అందరు డీలర్స్ నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని కల్తీ విత్తనాలు అమ్మవద్దని చెప్పడం జరిగింది.తప్పనిసరిగా రికార్డ్స్ రాయాలని చెప్పడం జరిగింది. ఎలాంటి కల్తీ విత్తనాలు అమ్మినచో చట్టపరమైన చర్య తీసుకుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో. సీఐ వేములవాడ వీర ప్రసాద్, ఏవో ముస్తాబాద్ దుర్గారాజు, ఏవో వేములవాడ సాయి కిరణ్ ,ఏవో కోనరావుపేట సందీప్ ,కానిస్టేబుల్ ఆంజనేయులు శ్రీనివాస్ గంగరాజు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



కామారెడ్డి ,జూన్ 04,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 8 తేదీన శ్రీ చాముండేశ్వరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక ఆలయ కమిటీ ప్రతినిధులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు అనంతరెడ్డి జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, సీతారాం మధు, తాటిపల్లి శ్రీకాంత్ ఐరన్ నరసయ్య ,గోపాల్ రెడ్డి శంకర్ రెడ్డి, నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్ పూల బోయిన రమేష్, ఎల్లం కొండ ఇంజం నాల వెంకటేశం నరేష్ నిమ్మ బాలరాజు రాజు కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో కార్మిక నేతల ఆశీర్వాదం



మహేశ్వరం, జూన్ 4 (తెలంగాణపత్రిక):అమీర్‌పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన వడ్డమోని నరేష్%-%సంధ్యల వివాహ మహోత్సవం కార్మిక వర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివాహ వేడుకకు కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షుడు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"వివాహం జీవితంలోని పవిత్రమైన మైలు రాయి. నరేష్, సంధ్యలు జీవితాంతం ప్రేమతో, పరస్పర గౌరవంతో సాగిపోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం. కార్మిక నాయకులుగా మేమూ ఇలా శుభ సందర్భాల్లో భాగస్వాములవడం గర్వంగా భావిస్తున్నాం," అని తెలిపారు. ఇక, కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, కన్నా రాజు, శ్రీను చారి తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహానికి హాజరైన అతిథులకు వధూవరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతీతో సమస్యలకు పరిష్కారం నర్సాపూర్ ఆర్డీవో మైపాల్

నర్సాపూర్ ప్రతినిధి జూన్ :04( తెలంగాణ దినపత్రిక )భూ సమస్యలు ఉన్నవారు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ సూచించారు. బుధవారం మండలంలోని ముట్రాజ్ పల్లి, తునికి గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి మాట్లాడారు భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారి కోసమే ఈ సదస్సులు ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు తమ భూమికి సంబంధించినటువంటి ఫిర్యాదులపై తాసిల్దార్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముట్రాజ్ పల్లిలో 79, తునికిలో 76 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఆర్డిఓ వెంట కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్రీహరి, సంబంధిత రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## భిక్షాటన కోసం రెండేళ్ల బాలుడి కిడ్నాప్..

# మూడు గంటల్లోనే ఛేదించిన పోలీసులు



కామారెడ్డి ,జూన్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భిక్షాటన చేసేందుకు రెండేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన ఓ జంట చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలైంది. కిడ్నాప్? ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం చోటుచేసుకోగా పోలీసులు మూడు గంటల్లో కేసును ఛేదించారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. భిక్కనూరుకు చెందిన మక్కాల అనే వ్యక్తి భార్యా పిల్లలతో కామారెడ్డిలో భిక్షాటన చేస్తుంటాడు.రోజూ మాదిరిగానే మంగళవారం భిక్షాటన అనంతరం రాత్రి సిరిసిల్ల రోడ్డులో ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద నిద్రించారు. అర్ధరాత్రి లేచి చూసేసరికి తమ కుమారుడు హర్షిత్ కనిపించకపోయేసరికి బుధవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏఎస్పీ ఆధ్వర్యంలో సీఐ, ఎస్సైలు మూడు బృందాలుగా సీసీ కెమెరాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు.ఓ జంట బాబును ఎత్తుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద బాబుతో భిక్షాటన చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కిడ్నాప్ చేసిన జంట దోమకొండకు చెందిన పల్లపు రాజు, పల్లపు శారదగా పోలీసులు గుర్తించారు. అనంతరం వారిని అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. మూడు గంటల్లో బాబు కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులను ఏఎస్పీ అభినందించారు. సమావేశంలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ఎస్సై శ్రీరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## రేకొండ ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ

# చోరీ జరిగిన ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు..



చిగురుమామిడి,జూన్ 5(తెలంగాణ పత్రిక): జనసంచారం లేని,గ్రామ శివారుల్లో ఉన్న ఆలయాలను,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను టార్గెట్ చేస్తూ చిల్లర దొంగలు రెచ్చిపోతున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గుర్తుతెలియని దొంగలు మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడి ఆలయంలో దాదాపు 6సంవత్సరాలుగా ఉంటున్న 25తులాల వెండి,సంవత్సరం కాలంగా హుండీలో భక్తులు వేసిన ఆదాయం దాదాపు 10వేల రూపాయలతోపాటు అర్ధతులం బంగారు బొట్టు పిల్లలను ఎత్తుకెళ్లినట్లు గౌడ సంఘం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దొంగతనం జరిగిన తీరును గమనించిన గౌడ సంఘం అధ్యక్షుడు పాకాల రమేష్ గౌడ్ వెంటనే చిగురుమామిడి పోలీసులకు సమాచారం అందించారు.ఆలయానికి చేరుకున్న పోలీసులు పలుకోణాల్లో విచారణ చేపట్టారు. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పొలాల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ను టార్గెట్ చేసి అందులో ఉన్న కాపర్ వైర్ ను చోరిచేసి లక్షలాది రూపాయల నష్టం చేస్తున్నారు. ఓరి చేసిన దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని గౌడ సంఘం అధ్యక్షుడు పాకాల రమేష్ గౌడ్,గోపగోని సత్యనారాయణ,గోపగోని సంపత్,పడాల శ్రీనివాస్ గౌడ్, ఏరుకొండ కుమార్,పరకాల కొండయ్య,తదితరులు పోలీసులను కోరారు.

# బ్యాంకర్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జూన్ 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అధ్యక్షతన డిసిసి డిఎల్ ఆర్సి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బ్యాంకులవారీగా, వివిధ సంక్షేమ శాఖల వారీగా స్వయం ఉపాధి, ఎస్ హెచ్ జి , వ్యవసాయ తదితర రుణాల లక్ష్యాలు, వాటి ప్రగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట రుణాలు, విద్య రుణాలు, బ్యాంకు లింకేజీ మహిళా రుణాలు, శ్రీనిధి రుణాలు, స్వయం ఉపాధి రుణాలను సకాలంలో మంజూరు చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకర్లు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. డిఆర్డిఏ వారు మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల లక్ష్యాలను సకాలంలో సాధిస్తూ, స్వయం సహాయక సంఘాల నుండి రుణ బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. యువకులకు, లబ్ధిదారులకు, నిరుద్యోగులకు జిల్లా పారిశ్రామిక కేంద్రం ద్వారా అందజేసే రుణాల వివరాలపై అవగాహన కల్పిస్తూ వివిధ బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిఎం డిఐసి లాలు నాయక్ ను ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు త్వరగా అయ్యేలా బ్యాంకార్లతో సమన్వయం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా 8204.51 కోట్ల రూపాయల వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. వాటిలో ప్రాధాన్యత రంగానికి 6993.58 కోట్లు, ప్రాధాన్యతర రంగాలకు 1210.93 కోట్ల రూపాయల కేటాయించారు. 5666.20 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎల్డియం చంద్రశేఖర్, డిడిఎం నాబార్డ్ ప్రవీణ్, ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్, డిఆర్డిఎ ఏపిడి మురళీకృష్ణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



గొల్లపల్లి జూన్ 04తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండలంలోని బొంకూర్ గ్రామంలో నేడు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఉత్సాహంగా జూన్ 5 నుండి 18, వరకు వ్యవసాయ శాస్త్రవేత్తలకు మరియు రైతులకు ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా యొక్క సరైన వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం మరియు వారి సందేహాలను నివృత్తి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డా"ప్రజ్ఞ ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని రైతులకి సూచించారు. అలాగే పంట నష్ట పరిహారం మరియు పంట మార్పిడి గురించి రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ పి. అరుణ్ కుమార్ సహాయ అధ్యాపకులు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సంధ్య చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జూన్ 10 వరకు రెసిడెన్షియల్

# పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 04 ( తెలంగాణ పత్రిక ) జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని , పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించా లన్నారు. హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలన్నారు.పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలిం చాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు.హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ తయారు చేసి ప్రతి అంశం పూర్తి అయ్యేలా చూడాలన్నారు.ఈసమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




శంషాబాద్ ప్రతినిధి, జూన్ 04,తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో 110 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి,మాజీజెడ్పిటిసి నీరటి తన్వీరాజు తో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేసారు. కార్యక్రమంలో శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్ శేఖర్ యాదవ్ జల్ పల్లి నరేందర్, మహేందర్ ముదిరాజ్ కోటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపిటిసి చందనవెల్లి శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ సిఫార్సు చేస్తేనే ఇల్లు - పేదోడైన ఇల్లు ఇచ్చేది లేదు

## చక్రం తిప్పుతున్న ఆ పంచాయతీ కార్యదర్శి - పేదోడి కళ కాటికి పోయేంతవరకూ నెరవేరదా!ఎంపీడీవో సునీల్ కుమార్




పినపాక, జూన్ 04 ( తెలంగాణ పత్రిక) 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని కావాలని గెలిపించారు . అన్నింటికన్నా కాంగ్రెస్ పార్టీ వస్తే ఇల్లు వస్తుందనేది పేదోడి నమ్మకం. కాంగ్రెస్ పార్టీ ఆ నమ్మకాన్ని నెరవేర్చే ప్రయత్నం మొదలైంది. సంతోషంలో ఉన్న పేదవాడి నమ్మకాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ,ప్రభుత్వ అధికారులు వారి ఆశలను అడియాశలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. ముందుగా ఇంటి స్థలం ఉండి బరకాలు, పూరిల్లలో నివసించే పేద ప్రజలను %ూ%1 కేటగిరిగా గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి .సొంత స్థలం ,ఇల్లు కూడా లేనివారు %ూ%2 గా గుర్తించబడతారు .మిగతా వారిని ప్రభుత్వం %ూ%3 గా గుర్తించింది . పేదలైన వారి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వం భావించింది.ఆదిశగా అడుగులు వేస్తుంది. కానీ పినపాక మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఎంపిక జరిగి అధిక మొత్తంలో అనర్హులకు మంజూరు పత్రాలు ఇప్పించినట్లు తెలుస్తుంది. వివరాలలోకి వెళితే ....పినపాక మండలం తోగ్గూడెం గ్రామపంచాయతీలో 28 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ 28 మంది పేర్లలో గత మూడు నెలలుగా సర్వేలు చేసి %ూ%1 ప్రాధాన్యత క్రమంలో ఉన్న వారికి కాకుండా అధిక మొత్తంలో పేదలను మరిచి ఇందిరమ్మ కమిటీలు సూచించిన వారికే ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. కొంతమంది కాంగ్రెస్ పార్టీ చోటా నాయకులు ,అధికారులు కుమ్మక్కై ,కాసులకు కక్కుర్తి పడి లోపాయి కారు ఒప్పందంతో అసలు పేర్లను తీసి కొసరి పేర్లను చేర్చినట్లు నిజమైన లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఆర్థికంగా మెరుగ్గా ఉన్న వారిని, ఒకే ఇంట్లో ఒకటి కన్న ఎక్కువమందికీ ,ఊర్లో లేని వారిని ఈ జాబితాలో చేర్చినట్లుగా తెలుస్తుంది. మొత్తం వ్యవహారాన్ని తోగ్గూడెం స్థానిక పంచాయతీ కార్యదర్శి చక్రం తిప్పుతున్నట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న పంచాయతీ కార్యదర్శి కి ప్రజల బాగోగులు తెలుసు. పేదోడు తెలుసూ,ఉన్నోడు తెలుసు .ఇవన్నీ తెలిసి కూడా పార్టీ నాయకులతో కుమ్మక్కై తప్పుడు సర్వేలు చేసి లేనోడిని ఉన్నోడిగా , ఉన్నోడిని లేనోడుగా సర్వేలలో నమోదు చేసినట్లు తెలుస్తుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఇల్లు కోల్పోయిన వారున్నారు. ఇల్లు లేక నాలుగు బరకాలో, తడికలో కట్టుకొని ఉంటున్న ప్రజలూ ఉన్నారు .అయినా వారిని కాదని పైసలు ఇచ్చినోడికే పథకం అనే నాదుని ఈ కార్యదర్శి నిజం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అక్రమాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారికి తెలుపగా కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా సమాధానం ఇవ్వడం చర్చనీయంగా మారింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం కాకుండా పేదోడైనా, ఉన్నోడైనా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే ఇండ్లుమంజూరు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. ప్రభుత్వ నిబంధనలకు గ%శీ%డ్డి కొట్టి ఏ పేర్లు కమిటీ ప్రస్తావిస్తే ఆ పేరును ప్రాతిపదికగా తీసుకుంటామనడం ఎంతవరకు సమంజసం. ఇటువంటి మాటలు ఒక మండల స్థాయి అభివృద్ధి అధికారి (పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్ )అనడంతో మండల ప్రజలు అయోమయానికి గురవుతున్నారు . ప్రజలకు న్యాయం చేయాల్సినటువంటి ఇటువంటి అధికారుల పరిపాలనలో ప్రజల సొంతింటి కలలు నెరవేరేనా. బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు గ్రామానికో కాంగ్రెస్ నాయకుడు కనిపించలే. ప్రజలే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అటువంటి నిరుపేద ప్రజలను నేడు ఆ పార్టీ వాడు ,ఈ పార్టీ వాడు అని ప్రజలను విడదీసి పేదలకు అన్యాయం చేస్తున్న నాయకులు ,అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎన్నికల సమయంలో అందరి ఇళ్లకు పోయి ఓట్లడిగేవాడు గెలిచినాక పేద ప్రజలను విడదీయడం ఎందుకు.పేదవాడికి న్యాయం జరగాలనేదే ప్రయత్నం ప్రభుత్వం ఏదైనా పేద వాడికి న్యాయం జరగాలనేదే తాపత్రయం.

## ఆసుపత్రి వచ్చే రోగులతో

# మన ప్రవర్తన మర్యాదగా ఉండాలి-

**- ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి- ఆసుపత్రి సిబ్బంది హాజరు బయోమెట్రిక్ ద్వారా పర్యవేక్షించాలి- టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి- మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 04 ( తెలంగాణ పత్రిక ) ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులతో మన సిబ్బంది ప్రవర్తన మర్యాదగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మంథని ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చాలని లేని పక్షంలో. పారిశుధ్య కాంట్రాక్టర్ చెల్లింపులు నిలిపి వేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఆసుపత్రి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల తో సిబ్బంది చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు సమాచారం అందుతుందని, పని తీరు మార్చుకొని పక్షంలో వేటు వేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి విధులకు డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని, రెగ్యులర్ గా వైద్యుల హాజరు వివరాల నివేదికను సమర్పించాలన్నారు.మంథని ఆసుపత్రి వచ్చే ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని అన్నారు. మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలో విశ్వాసం కల్పించేలా మనం పని చేయాలని కలెక్టర్ సూచించారు.మంథని పట్టణంలో 26 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఆసుపత్రి అవసరమైన భూమి వైద్య శాఖకు బదలాయింపు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పెద్దపల్లి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి పనులు వర్షా కాలం లోపు ఒక బ్లాక్ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ త్రాగు నీటి సరఫరా

# కలుషితం కావడం లేదు

**- కబ్జాకు గురైన 70 ఎకరాల రికవరీకి చర్యలు- అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన చేపల చెరువు నిర్మూలిస్తాం- మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని ఎన్.పి.డి.సి.ఎల్. కు ఆదేశం- ఎల్లంపల్లి ప్రాజెక్టు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్ డీ వేణు**



పెద్దపల్లి,ప్రతినిది జూన్ 04 ( తెలంగాణ పత్రిక ) ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మహా నగరానికి సరఫరా చేసే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ , సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుహాొమాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే త్రాగు నీటి ముందుగా హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్ కు పంపే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు కల్వడం లేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన త్రాగునీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.నీటిపారుదలహాొ శాఖ కు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా కు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్ పాండ్) వేసినట్లు గమనించామని,హాొ ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారి పై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని,హాొ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్.పి.డి.సి.ఎల్.కు సమాచారం అందించారని,హాొ అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, అంతర్గాం తహసిల్దార్,తూము రవీందర్ మత్స్య శాఖ సహాయ సంచాలకులు, ఈఈ నీటిపారుదల శాఖ. రామగుండం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు ఇలియాస్ కు సన్మానం



కామారెడ్డి ,జూన్ 4 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, అధ్యక్షులు అనంత రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులను కలిసి శాలువతో సన్మానం చేశారు. కార్యదర్శి శ్రీకాంత్, ఐరన్ నరసయ్య, సిద్ధారెడ్డి, గోపాల్ రెడ్డి నర్సారెడ్డి, అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్, శంకర్ రెడ్డి, ఎల్లం కొండ అంజము, నాల%శీ% వెంకటేశం, నరేష్,నిమ్మ బాలరాజ్, రాజు, కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నందిని విక్రమార్క



తెలంగాణ పత్రిక: ఖమ్మంస్టాఫ్ రిపోర్టర్ /బోనకల్ జూన్ 4:మధిర నియోజకవర్గం బొనకల్ మండలం చిన్న బీరెల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## లక్ష్మీదేవిగూడెం గ్రామ ప్రజలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర శుభాకాంక్షలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 4:వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ జాతర మహెూత్సవ మహెూత్సవానికి విచ్చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మండల,గ్రామ ప్రజలకు భక్తులకు శ్రేయోభిలాషులకు నాయకులకు కార్యకర్తలకు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర శుభాకాంక్షలు. వేద పండితులచే జరగబోవు జాతర మహెూత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ ఆశీస్సులు పొందాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుకట్టి. మోహన్ రావు – సంపూర్ణ దంపతులు కోరారు.

## వైరా 6న వైరాలో బాణోత్ మదన్ లాల్ సంతాప సభ



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 4 ఈ నెల 06 వైరాలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం వైరా రింగ్ రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులు, మదన్ లాల్ అభిమానులు, ప్రతి ఒక్కరు ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులలో తొలి రోజు 936 దరఖాస్తులు

సంగారెడ్డి జూన్ 4(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. :సంగారెడ్డి జిల్లాలో మంగళవారం నిర్వహించిన భూభారతి సదస్సుల్లో 53 గ్రామాల నుంచి 936 దరఖాస్తులు వచ్చినట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్ల క్రాంతి తెలిపారు. సంగారెడ్డి డివిజన్లో 464, జహీరాబాద్ డివిజన్లో 85, అందోల్ డివిజన్లో 208, నారాయణఖేడ్ డివిజన్లో 179 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూభారతిలో వచ్చినటువంటి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వాటిని తీసుకుని ప్రతి విలేజ్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తులను విలేజ్ వైస్ గా తొందరగా నిర్వహించాలని తెలపడం జరిగినది. భూభారతి సందర్భంగా ఒకటి రోజు 936 దరఖాస్తులు రావడం ఇలాగే ప్రతిరోజు ఈ నెల మొత్తం భూభారతి ఉంటుంది కాబట్టి వచ్చిన దరఖాస్తుల నన్నిటిని సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆమె సూచించారు. ఏ డివిజన్ వారు ఆ డివిజన్లలో ఎమ్మార్వో, ఆర్డీవో పరిధిలో చేతల స్థాయిలో పరిశీలించి రైతులకు మేలు చేసే విధంగా చూసుకోవాలని ఆమె తెలపడం జరిగినది. రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.



# బీఆర్ఎస్ పై మంత్రుల మండిపాటు!



నల్గొండ: పదేళ్ల బిఆరెస్ పాలన –పదహారు నెలల కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన సాగు నీటి ప్రాజెక్టులు నాణ్యత లోపం తో కూలిఇప్పుడు ఇలా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని కాంగ్రెస్ మంత్రులు బిఆరెస్ పై బాణాలు ఎక్కు పెట్టారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ లకు ప్రజా ధనం దుర్వినియోగం అయ్యిందని మంత్రులు మండి పడుతున్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును బిఆరెస్ అప్పటి తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా చెప్పుకున్నా... ఇప్పుడు అవినీతి నిండిపోయిందనే ఆరోపణలు కాంగ్రెస్ చేస్తుంది.

ఈ ప్రాజెక్టు కోసం 94వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.ఆశించిన ఫలితాలు మాత్రం రాలేదని వాదన వినిపిస్తుంది. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ఎక్కువ దృష్టి పెట్టి, దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందనని ఆరోపిస్తున్నారు. పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం 94 వేల కోట్లను ఖర్చు పెట్టింది. వాళ్ల టైం లోనే డిజైనింగ్ అయింది, వాళ్ల టైంలోనే పూర్తి చేశారు,వాళ్ల టైంలోనే కూలిపోయిందని బిఆరెస్ పై విరుచుకు పడుతున్నారు. "గత పదేళ్లలో ఇరిగేషన్ శాఖ 1లక్షా81 వేల కోట్లు ఖర్చుపెట్టి ఎస్ ఎల్‌బిసి , దేవాదుల, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ,నెట్టెంపాడు, భీమ లాంటి ప్రాజెక్టులు 1 పర్సెంటేజ్ కూడా పూర్తి చేయలేదు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు ఏదో విధంగా ఈ ఎస్ ఎల్బీ సి ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

చాలాకాలం కింద ఆగిపోయిన గందమల్ల ప్రాజెక్టును కూడా తిరిగి ప్రారంభిస్తున్నాం. మేము వచ్చిన తర్వాతనే ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులను పురోగతి సాధించి ముందుకు తీసుకుపోతున్నాము. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఏ విధంగా ఎక్కువ ఆయకట్టు స్టిరీకరణ సాధించెలా చర్యలు చేపడతాం.పదేళ్ల బిఆరెస్ పాలన లో"దక్షణ తెలంగాణ ప్రాజెక్ట్ లకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు.. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో... రైతులు ఆందోళన చెందు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత... ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటు న్నారు. ఇప్పటికే మన జిల్లాలో 80% ధాన్యాన్ని కొనుగోలు చేశాం. తప్పకుండా మీ సమస్యలలో మేము ఒకడిగా ఉంటామని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత... 80 నుంచి 84 శాతం జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందడంతో లబ్ధిదారులు ఈ పథకం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నిటిలో సన్న బియ్యం పథకం నాకు చాలా నచ్చిందంటున్న మంత్రి గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం పక్కదారి పట్టాయన్నారు.

కానీప్రతి షాపులో నాలుగు రోజులలోనే సన్న బియ్యం బియ్యం అయిపో తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం... కాలేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి ఆరోపణలు చేస్తుంటే, బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తోంది. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన శత్రువని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ రాజకీయఆరోపణలు,ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. మిర్యాలగూడ లో జరిగిన మీటింగ్ లో కోమటిరెడ్డి మాట్లాడుతూ, ఓపెద్దాయన అంటాడు తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ పార్టీ ఏఅని. పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డాయన కాంగ్రెస్పై నిందలు వేయడం సరికాదని మంత్రి హితవు పలికారు.. తెలంగాణ లో ప్రాజెక్టు అవినీతి గుట్టలు.. బయటపడుతున్న కొద్దీ...కాంగ్రెస్, బిఆరెస్ నేతల మధ్య రాజకీయ ఆరోపణలు పెరుగుతున్నాయి.రోజు రోజు కు రాజకీయం వేడెక్కుతుంది.సంక్షేమ పథకాల అమలు పై బిఆరెస్ నిలదీస్తుంది.ఆరోపణలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందా?ప్రజలకు న్యాయం జరుగుతుందా? తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టు లు, ప్రజల ఆశలు, రాజకీయ నాయకుల అవినీతి... ఈ కథకు ముగింపు ఎప్పుడు?వేచి చూడాల్సి ఉంది.

# కొలకాని అశ్వినికి సన్మానం

కొడిమ్యాల: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యంను సాధించాలంటే తప్పని సరిగా పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్యనభ్యసించాలని 1983–84 కొడిమ్యాల పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు అన్నారు.ఇస్రో వారి ప్రతిష్టాత్మక యువ విజ్ఞాన కార్యక్రమం–2025కు ఎంపికైన స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థిని కొలకాని అశ్వినిని వారి స్వగ్రామం నాచపల్లిలో ఆదివారం మధ్యాహ్నం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో సైన్స్,గణితం పట్ల మరింత ఎక్కువ శ్రద్ధ చూపి సమాజహిత వినూత్న ఆవిష్కరణలను చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. దేశ వ్యాప్తంగా వేలాది మంది 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ యంగ్ సైంటిస్టు కార్యక్రమానికి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా వారి నుండి 350 మందిని ఎంపిక చేయగా అందులో మన రాష్ట్రం నుండి ఈ సారి 12 మంది ఎంపికవగా ఇందులో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి 4గురు విద్యార్థినిలు ఉ ఒడడం హర్షదాయకమన్నారు. ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ లో అంతరిక్ష సాంకేతికత అనువర్తనాలపైన జరిగే శిక్షణా కార్యక్రమంలో అశ్వినితో




పాటుగా పెద్దపల్లి జిల్లానుండి ముగ్గురు విద్యార్థినిలు పి.సాత్విక,పి. సిరివెన్నెల,టి.సాయివర్షితలు కూడా పాల్గొనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు చెన్నమనేని మహేందర్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో అశ్విని ఉన్నత చదువులకు తనవంతు సహాయ సహకారాలందించనున్నట్టు తెలిపుతూ తక్షణమే కొంత నగదును విద్యార్థినికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జి.భూమేశ్వర్ కార్యవర్గ సభ్యులు,మహేందర్ రావు,ఎ.జనార్ధన్,కె.గంగాచారి, ఎం.లక్ష్మ ణాచారి, ఎం.శ్రీనివాస్, కె.గంగరాజం, బి.రమేశ్, తల్లిదండ్రులు లక్ష్మి,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ జీవన సౌందర్యం

## ఇస్లాం బోధ



అన్నింటికంటే అత్యుత్తమ సంపాదన ఏదీ? అని ముహమ్మద్ (సఅసం)ను కొందరు సహచర మిత్రులు అడిగారు. 'తన స్వహస్తాలతో సంపాదించిన దానికంటే ఉత్తమమైన సంపాదన మరొకటి లేదు' అని చెప్పారు. ప్రవక్త చెప్పిన ఈ మాట శ్రమ శక్తి ఔన్నత్యాన్ని తెలి యజేస్తుంది. పనీపాటా లేకుండా తిరగడం ఇస్లాం స్ఫూర్తికి విరు ద్ధమైన విషయం. చాలామంది పని చేయకుండా, చేతులకు మట్టి అంటకుండా డబ్బు సంపాదించాలని అనుకుంటారు. సంపాదన కోసం దగ్గరి మార్గాలు వెతుక్కుంటారు. ప్రాపంచికంగా వారు తమ అవసరాలు తీర్చుకుంటారేమో కాని, ధార్మికంగా వాళ్లు విజయం సాధించలేరు. చాలా సంవత్సరాల క్రితం శ్రమ గొప్పతనాన్ని ముహమ్మద్ ప్రవక్త చాటి చెప్పారు. ఒకసారి ఒక సహచరుడు కట్టెలు కొట్టి కొట్టి చేతులు బొబ్బలెక్కాయి. ముహమ్మద్ ప్రవక్త (సఅసం) అతని చేతులను తన రెండు చేతులతో పట్టుకొని ముద్దాడారు. ఇలాంటి కష్టజీవులంటే అల్లాహ్‌కు ఎంతో ఇష్టమని చెప్పారు. పని చిన్నదైనా, పెద్దదైనా పని పనే అవుతుంది. చేసే పనిని శ్రద్ధగా చేయాలి. స్వహస్తాలతో పనిచేసి సంపాదించడం పట్ల సిగ్గుపడాల్సిన పనేం లేదు. ఖాళీగా కాలక్షేపం చేయడం కంటే ఎప్పుడూ ఏదో ఒక పనిలో లీనమవడం ఉత్తమం. 'ఖాళీ మెదడు దెయ్యాల కొంప' అనే సామెత ఉండనే ఉన్నది.

ఏ పనీ లేనివారే పాపాలకు, నేరాలకు ఒడిగడుతుంటారు. పనుల్లో చిన్న పనులు, గొప్ప పనులనేమీ ఉండవు. ఎవరు చేసే పని వారికి గొప్ప. ప్రతీ ఒక్కరూ పనిచేసి సంపాదించి ఉపాధిని పొందడమే ఆత్మగౌరవం. అక్రమ మార్గాల ద్వారా ఆర్జించడం ధర్మ నిషేధం. అక్రమ మార్గాల ద్వారా పొట్టపోసు కున్న శరీరం నరకాగ్నిలో కాలిపోతుందని ప్రవక్త హెచ్చరిక.

# ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ లకు కృతజ్ఞతలు తెలిపిన విడిసి, ఎండిసి

బుగ్గారం / జగిత్యాల జిల్లా:జగిత్యాల జిల్లాలో బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా గుర్తించి రెవెన్యూ సదస్సులు ప్రారంభించినందులకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు, ఇతర అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుగ్గారం విడిసి, ఎండిసిలు కృతజ్ఞతలు తెలిపాయి. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన మండల కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటి కన్వీనర్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ రైతులు ఇట్టి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం హర్షణీయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు ఏక తాటితో



వ్యవహరించి రైతుల సమస్యలను, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని తెరపైకి తేవడం జరిగిందన్నారు.

## రేషన్ షాపుల ముందు పాడి గాపులు కాస్తున్న ప్రజలు



సంగారెడ్డి జూన్ 4 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:గంటల తరబడి క్యూలైన్లో నిలబడలేక సంచులు చెప్పులు పెడుతున్న ప్రజలు ఒక్క వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నుండి 45 నిమిషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం 6 గంటల నుండి క్యూలో నిల్చోని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి జూలైలో ఇబ్బంది పడుతున్న ప్రజలు. సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో శాంతినగర్ లో క్యూలైన్లలో వేచి ఉన్న ప్రజలు. ఎందుకు ఆలస్యం అవుతుందని రేషన్ డీలర్ను నిలదీయగా సర్వర్ ప్రాబ్లం ఉందని సాంకేతిక నిపుణులు వచ్చి సరి చేసే వరకు ఏమి చేయలేమని సమాధానం ఇస్తున్నారని అగ్రం వ్యక్తం చేస్తున్న ప్రజలు. గత మూడు రోజులుగా కూలి పనులు చిరుద్యోగులు మానుకొని లైన్లో నిల్చుంటున్నామని మూడు రోజులుగా సర్వర్ ప్రాబ్లం అనే చెప్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు. పొద్దంతా డ్యూటీకి వెళ్లి సాయంత్రం కూడా లైన్ లో నిల్చుంటున్న ప్రజలు,మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేముందు సాంకేతిక లోపాలను సరి చేసుకోవడం తెలియదా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రజలు. ఒకరు తంబు పెట్టాలంటే మూడుసార్లు లేదా ఏడుసార్లు అవుతుందని దానికి ఇబ్బంది పడడం. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రేషన్ ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నా ప్రజలు.

## మూడు వేల అడుగులతో రక్తపోటు నియంత్రణ



వాషింగ్టన్ : రోజుకు మూడువేల అడుగులు వేస్తే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, అధిక రక్తపోటును తగ్గించవచ్చని తాజా అధ్యయనం కనుగొంది. రక్తపోటు నిపుణుడు అయిన పెస్కాటెల్లో.. అయోవా స్టేట్ యూనివర్సిటీలో డక్ చున్ లీ ల్యాబ్‌లో ఎలిజబెత్ లెఫెర్ట్స్ అనే మరికొంతమంది పరిశోధకులతో కలిసి ఈ అధ్యయనం చేశారు. రక్తపోటుకు సంబంధించి వారు చేసిన ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ కార్డియోవాస్కులర్ డెవలప్‌మెంట్ అండ్ డిసీజ్‌లో ప్రచురితమైంది. వయసుపైబడిన వారు అధిక రక్తపోటుతో బాధపడుతుంటారు. వీరు ఈ వయసులో రోజూ చేసే వాకింగ్ సమయాన్ని పెంచడం వల్ల వారికి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయా లేదా అన్న కోణంలో ఈ పరిశోధన చేశారు. అయితే తాజా అధ్యయనానికి ముందు రోజుకు సగటున నాలుగు వేల అడుగులు వేసిన వృద్ధులపై అధ్యయనం చేశారు. అయితే నాలుగువేల అడుగులు అంటే మరీ ఎక్కువ సమయం పడుతుండటంతో ఎక్కువ శారీరక శ్రమ వల్ల వారు అలసటకు గురయ్యే అవకాశం ఉంది. అందుకని రక్తపోటు నియంత్రణకు రోజుకు సగటున 3 వేల అడుగులు నడవడం సహేతుక లక్ష్యమని పరిశోధకులు నిర్ణయించారు. కోవిడ్ మహమ్మారి ఉన్న సమయంలోనే ఈ అధ్యయనాన్ని నిర్వహించినట్లు పరిశోధకులు చెప్పారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వృద్ధులకు పెడోమీటర్లు, రక్తపోటు మానిటర్లు, స్టెప్ డైరీలతో కూడి ఓ కిట్‌ను పరిశోధకులు వారికిచ్చారు. రోజూ వారు ఎన్ని వేల అడుగులు వేస్తున్నారో పరిశీలించారు. ఇందులో పాల్గొన్న 21 మందిలో ఎనిమిది మంది అధిక రక్తపోటు నిరోధక మందులు వాడుతున్నారు. వీరంతా రోజూ చేసే వాకింగ్ సమయాన్ని మరికొంతసేపు పెంచడం వల్ల.. రక్తపోటు నియంత్రణలో ఉందని పరిశోధకులు గమనించారు. ఈ అధ్యయనంలో రక్తపోటు నియంత్రణకు శారీరక శ్రమ ముఖ్యమని పరిశోధకులు కనుగొన్నారు.

## భారత్‌లో తయారీకి టెస్లా అనాసక్తి

న్యూఢిల్లీ : ఎలన్ మస్క్‌కు చెందిన దిగ్గజ విద్యుత్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్‌లో కార్ల తయారీకి ఆసక్తిగా లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి తెలిపారు. అయితే దేశంలో షోరూంలు ఏర్పాటు చేయడం ద్వారా ఇక్కడ అమ్మకాలు చేసుకోవాలని భావిస్తుందన్నారు. మీడియా సమావేశంలో కుమార స్వామి మాట్లాడుతూ.. "టెస్లా కేవలం షోరూంల ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటం లేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సాహక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు" అని మంత్రి కుమార స్వామి తెలిపారు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫిబ్రవరిలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం తమను వాడుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. భారత్‌లో ఎలన్ మస్క్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని.. మస్క్ వరకు అది మంచిదే కావొచ్చని.. కానీ.. అమెరికా పరంగా అది చాలా అన్యాయమైన నిర్ణయమని అన్నారు. భారత్‌లో ఐఫోన్ల తయారీని ట్రంప్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. భారత్‌లో తయారైన ఫోన్లు అమెరికాలో విక్రయించాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని ఆపిల్‌కు స్పష్టం చేశారు. ఎలన్ మస్క్ కోసం మోడీ సర్కార్ విద్యుత్ వాహనాల తయారీ నిబంధనలు, ట్యాక్స్‌లు, ప్రోత్సాహకాల నిబంధనల్లో భారీ మార్పులు చేసిందనే విమర్శలు వచ్చాయి. అయినప్పటికీ టెస్లా భారత్‌పై అనాసక్తి చూపడం గమనార్హం.

